


# సూర్య

నేటి దినపత్రిక
www.suryaa.com
నిజామాబాద్
కామారెడ్డి
శుక్రవారం 29 ఆగస్టు 2025 9 పేజీలు






# కామారెడ్డిలో కుండపోత వర్షం

- జిల్లా కేంద్రం అతలా కుతులం - జనజీవనం అస్తవ్యస్తం
- కామారెడ్డిలో వర్ష బీభత్సం - కామారెడ్డి ఎల్లారెడ్డిలలో వర్ష బీభత్సం
- స్తంభించిన రాకపోకలు - జిల్లా కేంద్రంలో రికార్డు స్థాయి వర్షపాతం
- 50 ఏళ్లలో మొదటిసారి 33.4 సెంటీమీటర్ల వర్షపాతం
- అత్యధికంగా రాజంపేట మండలం అరుగొండలో 44 సెంటీమీటర్ల వర్షపాతం
- 14 గంటల్లో 50 సెంటీమీటర్లు వర్షపాతం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి:**
కామారెడ్డి జిల్లాలో భారీ వర్షాల కారణంగా జనజీవనం అస్తవ్యస్తమైనది. మంగళవారం రాత్రి ఒంటిగంట నుండి బుధవారం మధ్యాహ్నం నాలుగు గంటల వరకు కుండపోత వర్షం పడింది. మంగళవారం రాత్రి నుండి బుధవారం మధ్యాహ్నం వరకు 14 గంటలలో 50 సెంటీమీటర్ల వర్షం పడిందని వాతావరణ జిల్లా అధికారులు ప్రకటించారు. గురువారం రోజు మధ్యాహ్నం వరకు కూడా భారీ వర్షం పడడంతో జనజీవనం అస్తవ్యస్తమైంది. 2లో










## వరద బాధితులకు అండగా ఉంటాం

### - వరద పరిస్థితిపై మంత్రి సీతక్క సమీక్ష
### - జిల్లా యంత్రాంగానికి మార్గనిర్దేశం చేసిన మంత్రి సీతక్క

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**
కామారెడ్డి జిల్లాలో వరద పరిస్థితులపై పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ, ఉమ్మడి నిజాంబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి డా. ధనసరి అన సూయ సీతక్క ఎస్పీ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, స్పెషల్ ఆఫీసర్ రాజీవ్ గాంధీ హనుమంతు, ఫైర్ అద నపు డీజీ నాగిరెడ్డి, జిల్లా కలెక్టర్ (మిగతా 2లో)




### ముంపు గ్రామాలను సందర్శించిన

## ఎమ్మెల్యే, కలెక్టర్, సీపీ

2లో

### - సహాయక చర్యల పర్యవేక్షణ
### - యుద్ధ ప్రాతిపదికన సదుపాయాల పునరుద్ధరణ
### - అన్ని విధాలుగా ఆదుకుంటామని బాధితులకు భరోసా

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



# కామారెడ్డిలో కుండపోత వర్షం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి:**

గత 50 ఏళ్లలో ఒకేరోజు ఇంత భారీ వర్షం ఎప్పుడు చూడాలని పెద్దలు చెప్తున్నారు. రాజంపేట మండలం గుండారం పల్లె దవఖాన లో వర్షాలకు గోడకూలి యువ డాక్టర్ వినయ్ కుమార్ మృతి చెందారు. ఎడతెరిపి లేని భారీ కుండపోత వర్షంతో కామారెడ్డి ఎల్లారెడ్డి నియోజ కవర్గ ప్రజలు భయాందోళనలు చెందారు. అత్యధికంగా ఆర్గొండ లో 44 సెంటీమీట ర్ల వర్షం పడింది. కామారెడ్డి మెదక్ జిల్లాల సరిప ాద్దుల్లో భారీ వర్షం నమోదయింది. జంగంపల్లి శివారులోని కుంట లోకి కారు దూసుకెళ్లింది అందులో ప్రయాణిస్తున్న ఇద్దరిని ప్రజలు రక్షించారు. కామారెడ్డి తలమడ్ల మధ్య భారీ వర్షానికి రైలు పట్టాలు ధ్వంసం కావడంతో రెండు రెళ్లను రద్దు చేశారు. మరో రెండు రైళ్ళను దారి మళ్ళించారు. కామారెడ్డి మెదక్, కాచిగూడ, నిజామాబాద్, తిరుపతి రైలు సర్వీసులను దారిమలించారు. జిల్లా కేంద్రంలో లోతట్టు ప్రాంతాలను నీట మునిగాయి. రుక్మిణిగుంట గాంధీ నగర్ బతుకమ్మ కుంట సిరిసిల్ల రోడ్ ప్రాంతాలలో భారీ వరద నీరు చేరింది. హౌసింగ్ బోర్డులో వర్షం నీటికి కార్లు కొట్టుకుపోయాయి. జిల్లా కేంద్రవాసులు గడగడలాడిపోయారు. పెద్ద చెరువు పొంగి పొరలడంతో హౌసింగ్ బోర్డు అనేక ఇల్ల లోకి ఇండ్లలోకి నీళ్లు వచ్చాయి. దోమకొండ బిక్కనూరు రాజంపేట తాడువాయి బిబిపేట ఎల్లారెడ్డి లింగంపేట నాగిరెడ్డిపేట కామారెడ్డి మెదక్ జిల్లాల సరిహద్దు మండలాలలో మండలాలలో భారీ వర్షపాతం నమోదయింది. భిక్కనూరు జాతీయ రహదారి 44 పై వరద నీరు ప్రవహించింది. హైదరాబాద్‌బి కామారెడ్డి రాకపోకలు నిలిచిపోయాయి. కామారెడ్డి నిజామాబాద్ రాకపోకలు స్తంభించాయి. పాల్వంచ వాగు పొంగిపొర్లడంతో కామారెడ్డి కరీంనగర్ రాకపోకలు నిలిచిపోయాయి. పిట్లం బొగ్గు గుడిసె వాగులో వలస కార్మికులు చిక్కుకు పోవడంతో ఎస్డిఆర్ఎఫ్ బృందాలు కార్మికులను రక్షించాయి. కళ్యాణి వాగు ఉధృతంగా ప్రవహించడంతో పలువురు పశువుల కాపరులు చిక్కుకుపోయారు. కామారెడ్డి బిఎల్లారెడ్డి రహదారిపై లక్ష్మాపూర్ రోడ్డు ధ్వంసం కావడంతో రాకపోకలు స్తంభించాయి. 14 గంటలలో వరుణుడు విశ్వరూపం చూపడంతో కామారెడ్డి అతలా కుతలమైంది. భారీ వర్షానికి వణికిపోయింది. 14 గంటలలో సగటున 50 సెంటీమీటర్ల వర్షం పడిందని అధికారులు ప్రకటించారు. ఆకస్మిక వరదలతో వాగులు వంకలు పొంగి పొరిలాయి. క్లౌడ్ బరస్ట్ తో కామారెడ్డి ఎల్లారెడ్డి నియోజకవర్గల వర్గాల వర్ష బీభత్సంతో తల్లడిల్లిపోయారు. కామారెడ్డి జిల్లా కేంద్రం గడగడ వనికిపోయింది. క్లౌడ్ బరస్ట్ ముందస్తు జాగ్రత్త లేకపోవడంతో అకాల వర్షాలు సూచన లేకపోవడంతో ప్రజలు తల డిల్లిపోయారు. కామారెడ్డి కలెక్టరేట్ కార్యాలయంలో ఎమర్జెన్సీ హెల్ప్ లైన్, కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. 13వ వార్డు ప్రజలు డబుల్ బెడ్ రూమ్ లోకి నీళ్లు రావడంతో బయటకు వచ్చారు. భీమేశ్వర వాగు, కన్నాపూర్ వాగు, పెద్ద వాగు, పాల్వంచవాగు ఎడ్ల కట్ట వాగు తదితర భారీ వాగులు పొంగి ప్రవహించాయి. మరో రెండు రోజులు వర్షాలు ఉన్నాయని చెప్పడంతో జిల్లా కలెక్టర్ ఎస్పీ జిల్లా



వ్యాప్తంగా పర్యటిస్తున్నారు. గాంధారి మండలం సంఘం చెరువు నిండిపోయి చెరువు కట్ట ప్రమాద స్థాయికి చేరింది.

భారీ వర్షాలకు రాజంపేట మండలంలోని మూడు తండాలు నీటి మునిగాయి. అరగొండ, కొండాపూర్, ఎల్లాపూర్, ఎల్లారెడ్డిపల్లి తండాలు నీట మునిగాయి.

**- అత్యధికంగా ఆర్గొండ గ్రామంలో 44 సెంటీమీటర్ల వర్షం**

మంగళవారం రాత్రి నుండి బుధవారం మధ్యాహ్నం వరకు అత్యధికంగా రాజంపేట మండలం ఆరుగొండ గ్రామంలో 44 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు అయిందని అధికా రులు ప్రకటించారు. భిక్కనూరులో 23 సెంటీమీటర్లు, పాత రాజంపేటలో 20, దోమకొండలో 20, లచ్చ పేటలో 19, కలెక్టరేట్ 18,తాడువయి 15, ఎలుపు కొండ 15 లో సెంటీమీటర్ల వర్షపాతం నమోదు అయింది. చరిత్రలో మొదటిసారి 14 గంటలలో సగటున 50 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు అయిందని కామారెడ్డి పెద్దమనుషులు చెబుతున్నారు. రికార్డు స్థాయిలో వర్షపాతం నమోదు కావడంతో కామారెడ్డి ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలు తల్లడిల్లారు.







## వర్షంతో గోడ కూలి యువ వైద్యుడు దుర్మరణం

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలోని బీసీ కాలనీ పరిధిలో దుర్ఘటన చోటుచేసుకుంది. ఇపకాయల నారాయణ కుమారుడు వినయ్ 30 ఏళ్లు గోడ కూలి మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే, గత 2 రోజులుగా కురిసిన భారీ వర్షాల కారణంగా ఇంటి కాంపౌండ్ వాల్ పునాది నీటితో బలహీనపడింది. ఆగస్టు 27వ తేదీ కాంపౌండ్‌లో నీరు నిల్వ ఉన్న విషయాన్ని గమనించాడు. నీటిని బయటకు పంపించేందుకు గోడలో చిన్న రంధ్రం చేయాలని ప్రయత్నించాడు. అయితే గోడ ఒక్కసారిగా కూలిపోవడంతో ఆ గోడ ముక్కలు అతని మీద పడటంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన చూసిన కుటుంబ సభ్యులు, గ్రామస్తులు వెంటనే సహాయానికి పరుగెత్తినా అప్పటికే వినయ్ శరీరం శిధిలాల కింద ఇరుక్కుపోయింది. స్థానికులు కష్టపడి శరీరాన్ని బయటకు తీశారు. కానీ అప్పటికే ప్రాణం కోల్పోయాడు. దుర్ఘటనతో గ్రామంలో విషాదం నెలకొంది. దీనిపై ఎలాంటి అనుమానం లేదని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నట్లు ఎస్సై దత్తాత్రే గౌడు తెలిపారు.



## తెలంగాణ -మహారాష్ట్రకు రాకపోకల బంద్

**సూర్య రెంజల్ :**

త్రివేణి సంగమ గోదావరి ఉగ్రరూపం దాల్చి పొంగి పొర్లుతూ పరవళ్ళు తొక్కుతూ ప్రవహించడంతో ఇరు రాష్ట్రాలకు రాకపోకలు బంద్ అయ్యాయి. రెంజల్ మండలంలోని కందకుర్తి త్రివేణి సంగమ గోదావరి గురువారం ఉధృతంగా ప్రవహించింది. తెలంగాణ- మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతం కావడంతో ఇరు రాష్ట్రాలకు రాకపోకలు బంద్ అయ్యాయి. ఎగువ ప్రాంతమైనట్టువంటి మహారాష్ట్ర మరియు మంజీర నది అయినటువంటి నిజంసాగర్ ప్రాజెక్టు నుండి భారీ ఎత్తున వరద నీరు మూడు లక్షల క్యూసెక్కులకు పైగా రావడంతో గోదావరి నదిపై ఉన్నటువంటి బ్రిడ్జి పైనుండి పొంగి పారుతూ ప్రవహించింది. ఉదయం నుండి సాయంత్రం వరకు నదీ బ్రిడ్జి పై నుండి నీరు ప్రవహించడంతో రాకపోకలు జరగకుండా తహసిల్దార్ శ్రవణ్ కుమార్ ఎంపీడీవో కమలాకర్ ఎస్సై చంద్రమోహన్ మరియు అధికారులు పర్యవేక్షణ చేపట్టారు. నది పరిహకహ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జాలర్లు, పశువుల కాపర్లు నది వైపు వెళ్ళవద్దని హెచ్చరికలను జారీ చేశారు.

# వరద బాధితులకు అండగా ఉంటాం

(మొదటి పేజి తరువాయి)

ఆశీష్ సంగ్వాన్, ఎస్పీ రాజేష్ చంద్రతో పాటు అనేకమంది ఉన్నతాధికారులు పాల్గొన్నారు.సమీక్షలో మంత్రి సీతక్క మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో అధికారులు సమన్వయంతో సమర్థవంతంగా పనిచేశారని, క్లౌడ్ బరస్ట్ కారణంగా ఎల్లారెడ్డి, కామారెడ్డి నియోజకవర్గాల్లో ఏర్పడిన భయంకర వరద పరిస్థితులను ఎదుర్కొని ఆస్తి, ప్రాణ నష్టాన్ని నివారించగలిగారని పేర్కొన్నారు. హాస్టల్లో చిక్కుకున్న 300 మంది విద్యార్థులను రక్షించడం, పోచారం డ్యామ్ కింద మునిగిపోయిన 14 గ్రామాల ప్రజలను రాత్రికి రాత్రే పునరావాస కేంద్రాలకు తరలించడం వంటి చర్యలు అధికారుల కృషి, సమన్వయానికి నిదర్శనమని మంత్రి అభినందించారు. కామారెడ్డి జిల్లాలో ఇప్పటివరకు ఇద్దరు వ్యక్తులు మృతి చెందగా ఒకరు గల్లంతైనట్టు సమాచారం అందిందని తెలిపారు. వాతావరణం అనుకూలించకపోవడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా రివ్యూ చేయలేకపోయారని మంత్రి సీతక్క వివరించారు. రోడ్లు, చెరువుల కట్టలు దెబ్బతిన్న ప్రాంతాల్లో వెంటనే మరమ్మత్తు పనులు చేపట్టాలని, వాతావరణ శాఖ హెచ్చరికలను ప్రజలకు తెలియజేయాలని, ప్రమాదకర రహదారులపై పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసి రాకపోకలు నిలిపివేయాలని సూచించారు.ప్రజలకు సురక్షితమైన త్రాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని, వరద ప్రభావిత ప్రాంతాల్లో శానిటేషన్ పనులు వేగవంతం చేసి వ్యాధులు ప్రబలకుండా చూడాలని, ఇండ్లలోకి చేరిన నీటిని తొలగించి శుభ్రపరచాలని ఆదేశించారు. వరద ప్రభావంతో ఇళ్లు కోల్పోయిన బాధితులకు పరిహారం అందజేస్తామని హామీ ఇచ్చారు. అలాగే వ్యవసాయ, విద్యుత్, పంచాయతీరాజ్ శాఖలు నష్టాన్ని అంచనా వేసి నివేదిక సమర్పించాలని సూచించారు. మండల స్థాయికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు ప్రజలకు సమాచారం అందించాలని, వాగులు, చెరువుల కింద ఉన్న గ్రామాల ప్రజలను నిరంతరం అప్రమత్తం చేస్తూ నష్టం జరగకుండా అధికారులు క్షేత్రస్థాయిలోనే ఉండి పని చేయాలని మంత్రి సీతక్క ఆదేశించారు.కామారెడ్డి జిల్లా ఇప్పటివరకు ఎప్పుడూ చూడని విధంగా వరద బీభత్సాన్ని చవిచూసిందని, ఈ క్లిష్ట పరిస్థితుల్లో చక్కగా పనిచేసిన జిల్లా యంత్రాంగానికి అభినందనలు తెలియజేస్తున్నానని మంత్రి సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్రావు, ఎంపీ సురేష్ షెట్కర్, జిల్లా కలెక్టర్ ఆశిష్ సంఘ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, అదనపు కలెక్టర్ విక్టర్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ నాయక్, ఆర్డిఓ వీణ ఇతర ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముంపు గ్రామాలను సందర్శించిన ఎమ్మెల్యే, కలెక్టర్, సీపీ

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ఏకధాటిగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ముంపునకు గురైన గ్రామాలను నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య గురువారం సందర్శించారు. వరద నీటి ఉద్ధృతి వల్ల ముత్యాల చెరువు తెగిపోవడంతో ధర్పల్లి మండలం వాడి గ్రామంతో పాటు నడిమి తండా, బీరప్ప తండాలు ముంపునకు గురయ్యాయి. సమాచారం తెలిసిన వెంటనే సహాయక చర్యలకు ఆదేశించిన కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, సీ.పీతో కలిసి వాడి గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో వరద తాకిడికి గురైన ప్రాంతాలలో ఎమ్మెల్యే తో కలిసి పర్యటించి క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలి ంచారు. నీట మునిగిన పంట పొలాలు, తెగిపో యిన రోడ్లు, కూలిన విద్యుత్ స్తంభాలను పరిశీలి ంచి వరద ఉద్ధృతి తీవ్రతను అంచనా వేశారు. ఇళ్లలోకి వచ్చి చేరిన వరద జలాలతో వాటిల్లిన నష్టం గురించి స్థానిక ులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముంపు బాధిత కుటుంబాలకు ఆశ్రయం కల్పించిన ఒన్నాజిపేట్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించి ముంపు బాధితులకు కల్పించిన సదు పాయాలను పరిశీలించారు. ఎలాంటి భయాందోళన లకు గురి కావద్దని, ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించి ఆదుకుంటామని బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే, కలెక్టర్ భరోసా కల్పించారు. వారం రోజులకు సరిపడా ఆహార పదా



ర్థాలు, రక్షిత మంచి నీరు అందుబాటులో ఉంచా మని అన్నారు. కాగా, విద్యుత్, తాగునీటి వసతి వంటి సదుపాయాల పునరుద్ధరణకు యుద్ధ ప్రాతిపది కన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి ప్రాణ నష్టం జరుగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. మరో 48 గంటల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసినందున మళ్లీ వరద వచ్చినా సమర్థవంతంగా ఎదుర్కొనేలా, ప్రజలకు సహాయక చర్యలు అందించేలా అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉండాలని ఎస్.డీ.ఆర్.ఎఫ్. బృందాల కు, పోలీసులకు సూచించారు. కాగా, వాడి గ్రామాన్ని సందర్శించడానికి ముందు, రామడుగు, లోలం గ్రామాల వద్ద లో లెవెల్ వంతెన పై నుంచి ప్రవహిస ్తున్న వరద నీటిని కలెక్టర్, సీపీ లు పరిశీలించారు. ప్రమాదాలకు ఆస్కారం లేకుండా ఈ మార్గాల మీదుగా రాకపోకలను నిలిపి వేయించారు. వీరి వెంట నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి, ఇతర అధికారులు ఉన్నారు.

సూర్య
www.suryaa.com



# భారీ వర్షాలు ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు వంకలు

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండల పరిధిలోని అన్ని గ్రామాలలో భారీ వర్షాలు ఉధృతంగా కురియడంతో వాగులు వంకలు చెరువులు ఉదృతంగా ప్రవహిస్తున్నాయి .ప్రధానంగ మోతే పచ్చల నడుకుడ కప్పల వాగు ప్రవాహం తీవ్ర స్థాయికి చేరుకుంది. అలాగే గ్రామాలలో చెరువులు పూర్తిస్థాయిలో నీటిమట్టంతో నిండిపోవడంతో ఎప్పుడు తెగిపోతాయని ఆందోళనలో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. ఇన్ని రోజులు వర్షాభావ పరిస్థితులు ఎదుర్కొన్న దృశ్య రెండు రోజుల్లోనే భారీ వర్షాలు కురియడం తో వాగులు వంకలు అన్ని జలసంతరించుకున్నప్పటికిని ఎలాంటి అపాయం ముంచుకొస్తాయని ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. అయినప్పటికీ పోలీస్ శాఖ, విద్యుత్ శాఖ, రెవెన్యూ శాఖ, పంచాయత్ శాఖ, ప్రజలకు వెంట వెంటనే సూచనలు అందజేస్తూ అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని హెచ్చరికలు జారీ చేశారు



.అదేవిధంగా శిథిల వస్థ లో ఇళ్ల వద్ద ఎవరు ఉండవద్దని అత్యవసర పరిస్థితి తప్ప బయటకు రాకుండా ఉండకపోవడమే మంచిదని తెలియజేస్తున్నారు. అన్ని శాఖల అధికారులు అప్రమత్తమై ఉన్నారు. ఎలాంటి ఇబ్బంది కలిగిన వెంటనే సమాచారాన్ని అధికారులకు ఇచ్చినట్లయితే స్పందించి కాపాడే అవకాశాన్ని పొందవచ్చని అన్నారు. పడగల ఊర చెరువు, నవాబు చెరువు, కొత్తచెరువు పూర్తిస్థాయి నీటిమట్టంతో నిండిపోయింది. గ్రామాలలోని పెద్దవాగులలో నిర్మించిన చెక్ డ్యాములు నిండి ప్రవహిస్తున్నాయి. వరద ఉధృతి పెరిగిపోయింది. లక్కోరా వేల్పూర్ తదితర గ్రామాలను చెరువులన్నీ పూర్తిస్థాయిగా నీటితో నిండిపోయాయి. అయితే గతంలో కురిసిన భారీ వర్షాల కారణంగా రామన్నపేట గ్రామానికి ఉన్న రోడ్డు కొట్టుకపోవడంతో ప్రత్యామ్నయ మార్గంగా మొరంతో రోడ్డు మార్గాన్ని ఏర్పాటు చేశారు. ఇప్పుడు కురిసిన భారీ వర్షానికి రోడ్డు తెగిపోవ డంతో వేల్పూర్ రామన్నపేట గ్రామానికి రాకపో కలు తెగిపోయాయి .అక్కడ కల్వర్టును నిర్మించి నట్లయితే ఈ పరిస్థితి వచ్చేది కాదని రామన్న పేట వాసులు మొరపెట్టుకుంటున్నారు. అంక్సా పూర్లో మూడు చెరువులు పూర్తిగా వీటితో నిండి పోయాయి. అదే విధంగా ఇలాగే భారీ వర్షాలు కురిసినట్లయితే ఏ ప్రమాదం ముంచుకొస్తుందని ప్రజలు బిక్కుబిక్కుమం టున్నారు. అధికారులు మాత్రం అప్రమత్తమై ఉన్నారు .ఎలాంటి సంఘటనైన ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. గ్రామాల్లోని ఇబ్బందులు ఏర్పడితే పంచాయితీ కార్యదర్శి తక్షణమే సమాచారం చేరవేయాలని వారు స్పందిస్తారని ఎంపీడీవో బాలకిషన్ తెలిపారు. గ్రామంలోని చెరువులు వాగులు ఉదృతంగా ప్రవహిస్తున్నట్లయితే ఎవరు వెళ్లకుండా భారికేడ్లు ఏర్పాటు చేయాలని ఇప్పటికే అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఏది ఏమైనా భారీ వర్షాల కారణంగా అందరమూ అప్రమత్తమై జాగ్రత్త పడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ఇంటర్నెట్ సేవల నేపథ్యంలో రవాణా శాఖ స్లాట్ బుకింగ్ లో మార్పు చేసుకునే అవకాశం జిల్లా రవాణా శాఖ అధికారి

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి జిల్లాలోని భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలో ఇంటర్నెట్ సేవలు నిలిచిపోయిన దృష్ట్యా రవాణా శాఖలో గురువారం రోజున బుక్ చేసుకున్న స్లాట్స్ మరో రోజుకు బదలాయించుకోవాలని దరఖాస్తుదారులకు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి కోరారు. దరఖాస్తు దరఖాస్తుదారులకు మరో అన్న రోజుకు ఫ్లాట్ బుకింగ్ చేసుకునే అవకాశం ఉన్నందున మీసేవ కేంద్రాలలో తమ తమ స్లాట్ బుకింగ్స్ తేదీల మార్పును చేసుకోవాలన్నారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటారని రవాణా శాఖ అధికారి  తెలిపారు.

## భారీ వర్షాల నేపథ్యంలో పలు రూట్లలో బస్సులనునిలిపివేసిన టిజీఎస్ఆర్టీసీ - డిఎం

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో కామారెడ్డి ఆర్టీసీ బస్సులను నిలిపివేసిన అధికారులు కామారెడ్డి జిల్లా కేంద్రం నుండి వాళ్ల జిల్లాలకు వెళ్లే బస్సులు రోడ్డు మార్గాలు దెబ్బ తినడంతో బస్సులను నిలిపివేసినట్లు టీజిఎస్ఆర్టిసి కామారెడ్డి డిపో మేనేజర్ కరుణశ్రీ తెలిపారు. కామారెడ్డి జిల్లా నుండి కరీంనగర్, దోమకొండ, బిబిపేట్, కామారెడ్డి నుండి నిజాం సాగర్ వెళ్లే బస్సులు, అలాగే హైదరాబాద్ వెళ్లే బస్సులు నిలిపివేసినట్లు ఆమె తెలిపారు. కామారెడ్డి బాన్సువాడ కామారెడ్డి నిజామాబాద్ రూట్ బస్సులు నడుస్తున్నట్లు డిపో మేనేజర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు మూడు రోజులు భారీ వర్షాలు అనే పద్యంలో ప్రజలు అనవసర ప్రయాణాలు మానుకోవాలని ఆమె సూచించారు.

## సబ్సిడీ పరికరాలకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య వేల్పూర్**

వ్యవసాయ యాంత్రీకరణ పథకం 2025-26 సంవత్సరంకి గాను ట్రాక్టర్ తో నడిచే వ్యవసాయ పరికరాలు,స్ప్రేయర్లు,సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్ ,ఇతర వ్యవసాయ సంబంధిత పరీకరాలు సబ్సిడీ పై కావలసిన రైతులు సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారులను సంప్రదించి సెప్టెంబర్ 9 తారీకు లోపల దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి శృతి తెలిపారు.వానకాలం 2025 సీజన్ “పంట నమోదు”ప్రక్రియ ప్రారంభం అయ్యిందని కావున రైతు సోదరులు పంట వివరాలు అందించడం లో సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారులకు సహకరించలని తెలిపారు.

## రాజంపేటలో భారీ వర్షం

**- 35 మంది ప్రాణాలు రక్షించిన అధికారులు**

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల కేంద్రంలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా అనేక ఇళ్లకు నష్టం సంభవించింది. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజ లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ క్రమంలో మండలంలోని పిట్ల గల్లీ, కట్లకుంట గల్లీ ప్రాంతాల్లో ఇళ్లు కూలిపోవడం, గోడలు కూలిపోవడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. వెంటనే స్పందించిన ఇండియా సిబ్బంది, పోలీస్ విభాగం మరియు స్థానిక అధికారులు కలిసి సహాయక చర్యలు చేపట్టారు. ఎంపీడీవో బాలకృష్ణ మాట్లాడుతూ – “మా సిబ్బంది సమయానికి స్పందించడం వల్ల 35 మంది ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించగలిగాం. ప్రతి ఒక్కరి ప్రాణరక్షణ మా బాధ్యత. ఇలాంటి సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారులను సహకరించాలని కోరుతున్నాం” అని తెలిపారు. స్థానిక ప్రజలు అధికారులు తీసుకున్న వేగవంతమైన చర్యలను అభినందించారు. వరద ముప్పు ఇంకా కొనసాగుతుండటంతో అధికారులు రాత్రింబవళ్లు పహారా కాస్తూ, అవసరమైన సహాయక చర్యలకు సిద్ధంగా ఉన్నారు. ఇళ్లు దెబ్బతిన్న కుటుంబాలకు తాత్కాలిక నివాసం కల్పించేందుకు పంచాయతీ రాజ్ శాఖ చర్యలు చేపడుతోంది.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రమేష్, జీపీ కార్యదర్శి అశోక్ సమన్వయం వహించారు.

## కొలువు తీరిన గణనాథులు

**సూర్య వేల్పూర్**



గ్రామాల్లోని వాడవాడనా గణనాథులు కొలువు తీరాయి. యువజన సంఘాలు గ్రామ అభివృద్ధి కమిటీ ల ఆధ్వర్యంలో ప్రతిష్టించి ప్రత్యేక పూజలను నిర్వహిస్తున్నారు. ప్రతి ఏటా అంగరంగ వైభవంగా ఉత్సవాల నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. మంగళ వాయిద్యాలతో బ్యాండ్ భాజాలతో విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువచ్చి తమ తమ మండపాలలో ప్రతిష్టించారు. అదే విధంగా ఈ ఏడు కూడా యువజన సంఘాలు తమ యొక్క గణపతులను ఏర్పాటు చేసి పురోహితులచే ప్రత్యేక పూజలను నిర్వ హిస్తున్నారు. తొమ్మిది రోజులపాటు పూజలను నిర్వహించి అనంతరం నిమజ్జనాన్ని చేస్తారు. ఈసారి ప్రతి గ్రామంలో మండపాల వద్ద ప్రత్యేకత ను సంచరించే విధంగా డెకరేషన్లు ఏర్పాటు చేశారు. ఈ ఏడాది తొమ్మిది రోజులకే నిమజ్జనాన్ని నిర్వహించాలని పండితులు చెబుతున్నారు. సెప్టె ంబర్ ఏడవ తారీఖున చంద్రగ్రహణం ఉండడం తో కచ్చితంగా తొమ్మిది రోజులకే నిమజ్జనాన్ని చేయాలని సూచిస్తున్నారు. మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సాంస్కృతి కార్యక్రమాలు భజన కార్యక్రమా లు అందరిని ఆకట్టుకుంటున్నాయి.

## కోనాపూర్ చెరువు అలుగు - పంట పొలాలకు ముప్పు

**సూర్య బాన్సువాడరూరల్**



బాన్స్వాడ మండలంలోని కోనాపూర్ గ్రామ కొనసముందర్ చెరువులో అలుగు ప్రవాహం పెరిగి చెరువు కట్టను దాటుతూ భారీగా నీరు విడుదల అవుతోంది. అలుగు ప్రవాహం వలన వరి పంట పొలాల్లోకి నీరు చేరి పంట నష్టానికి దారితీసిం ది.కోనాపూరు సంగోజీపేట్ మధ్య ఉన్న వాగు బ్రిడ్జ్ పై కూడా ముంపు నీరు ఉధృతంగా పారిపోతోంది. దాంతో రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. కొంత దూరం వరకు పంట పొలాల్లో నీరు నిలిచిపోవడం గమనార్హం. పరిస్థితిని గ్రామస్థులు పరిశీలించగా, చెరువు కట్ట మరియు వాగు ప్రవాహం వల్ల పంటలు నష్టపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కోనాపూర్ మాజీ సర్పంచ్ వెంకటరమణ రావు దేశముకె, సెక్రటరీ భరత్, కారోబారి కృష్ణా, విట్టల్ రెడ్డి, అశోక్, శబాష్, శ్రీనివాస్, మసుధ్, మొగుల య్యతో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వేల్పూర్ లో పర్యవేక్షించిన డిసిపి

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలంలోని మోతే కప్పల వాగు పచ్చలనడు కూడా తదితర గ్రామాల్లోని వాగులను అదనపు డిసిపి బస్వారెడ్డి పరిశీలించారు. అనంతరం భారీ వర్షాల వల్ల ఇబ్బందులు ఏర్పడితే ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎస్ఐ సంజీవ్ కి సూచించారు .ప్రజల అప్రమత్తంగా ఉండాలని వాగులు ఉదృతంగా ప్రవహిస్తున్న దృష్ట్యా ఎవరు అటువైపు వెళ్ళకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఏమైనా ప్రమాదం పొంచి ఉంటే పోలీస్ శాఖ ఒక సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఆయన వెంట రూరల్ సీఐ శ్రీధర్ రెడ్డి ఎస్ఐ సంజీవ్ ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

## ఇంటర్మీడియట్ విద్యార్థి అదృశ్యం

**సూర్య రెంజల్**



మండలంలోని ఇంటర్మీడియట్ విద్యార్థి అదృశ్యమైన కేసు నమోదైనట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. ఎస్సై కథనం మేరకు వివరాల్లోకి వెళితే మండలంలోని సాటాపూర్ గ్రామానికి చెందిన ఇరగందుల శివ (17 )సంవత్సరాల యువకుడు కనిపించడం లేదంటూ తండ్రి ఇరగందుల నాగరాజు  ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. ఈనెల 20వ తేదీ సోమవారం రోజున బోధన్ లోని గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుకునేందుకు వెళుతున్నానని ఇంటి నుంచి బయలుదేరి వెళ్లాడని, 27 తేది నాటి వరకు తిరిగి రాకపోవడంతో తండ్రి ఫిర్యాదు చేపట్టారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## మంజీరా బ్రిడ్జ్ నీ పరిశీలించిన కాసుల, భాస్కర్ రెడ్డి

**సూర్య బాన్సువాడ రూరల్**



కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండల శివారులోని మంజిరా బ్రిడ్జి  వరద నీరుతో పొంగిపొర్లు  తోంది.నిజాంసాగర్ ప్రాజెక్ట్కు వరదలు రావడంతో22 గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదిలారు.దీంతో బాన్సువాడ పట్టణం పరిసర ప్రాంతాల్లో వాగులు ,చెరువులునిండిపోయాయి.మంజీరాలోకి భారీగా నీరు చేరడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్, మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డిలు పరిశీలిం చారు.బాన్సువాడ మాజీ మున్సిపల్ ఛైర్మన్ గంగాధర్,నాయకులు ఏజాజ్ ,రవీందర్, గోపాల్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, శ్రీధర్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. వరద పరిణామాలపై చర్చించి, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, మున్సిపల్ ,పోలీస్ సిబ్బంది మానిటరింగ్ చేస్తున్నారని తెలిపారు.

# వర్షబాధిత ప్రాంతాలలో కాసుల బాలరాజు

**సూర్య బాన్సువాడరూరల్**

రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో బాన్సువాడ పట్టణంలోని పలు ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకుపోయాయి .రహదారులు నీటమునిగిపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయంఏర్పడింది.కాలనీల్లో వర్షపు నీరు నిలిచి పోవడంతో ప్రజల జీవన విధానం దెబ్బతిన్నది.ఈ పరిణామాల నేపథ్యంలో రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు గురువారం పట్టణంలోని పలు ప్రాంతాలను మాజీ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు, మున్సిపల్ ఇంజనీర్లు, స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు.

**ప్రధాన రహదారి వద్ద సమస్యలు..**

ఎస్‌బీఐ సమీపం, హెూండా షోరూమ్ పరిసరాల్లో రహదారిపై నిలిచిన వర్షపు నీరు వాహనాల రాకపోకలకు ఆటంకం కలిగిస్తోందని ఆయన గమనించారు. మున్సిపల్ సిబ్బందిని పిలిచి పంపింగ్ మిషన్లు, డ్రైనేజీ మార్గాల ద్వారా నీరు



తొలగించేందుకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా తక్షణ చర్యలు తీసుకోవాలి. శాశ్వత పరిష్కారం కోసం ప్రత్యేక ప్రణాళికరూపొందించాలన్నారు.

**కాలనీల పర్యటన..**

సాయి కృపా నగర్‌ను సందర్శించిన కాసుల బాలరాజు స్థానికుల సమస్యలు విన్నారు. రహదారులు దెబ్బతినడం, కాలువలు మూసుకుపోవడం, వర్షపు నీరు ఇళ్లలోకి చేరడం వంటి సమస్యలను నివాసులు వివరించారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ ప్రజల ఇబ్బందులు తగ్గించడం ప్రథమ కర్తవ్యంగా భావిస్తున్నాం. తక్షణ చర్యలతో పాటు శాశ్వత డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తాం అని భరోసా ఇచ్చారు.

**కల్కి చెరువు పరిశీలన..**

ఆయన కల్కి చెరువును పరిశీలించారు. వర్షాలతో చెరువు నిండిపోవడం, ప్రవాహం పెరగడం గమనించిన ఆయన, చెరువు సురక్షితంగా ఉండేలా మున్సిపల్ అధికారులు, ఇరిగేషన్ శాఖ సిబ్బందిని అప్రమత్తం చేశారు. నీటి ప్రవాహం నియంత్రణలో ఉండేలా చూడాలి. అవసరమైతే ముందస్తు జాగ్రత్తలు తీసుకుని ప్రజలకు సమాచారం ఇవ్వాలి అని సూచించారు.

**అధికారులకు ఆదేశాలు..**

వర్షాకాలంలో పట్టణ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధి కారులతో సమీక్షలో ఆదేశించారు. ప్రతి ప్రాంతంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి.ఎక్కడైనా నీరు నిలిచిపోతే ఆలస్యం చేయకుండా తొలగించాలి అని మున్సిపల్ సిబ్బందికి సూచించారు.

## తెలంగాణ యువ కబడ్డీ ఛాంపియన్ షిప్ కి టెక్నికల్ అఫీషియల్ గా జి.సాయిలు

**సూర్య ఇందూర్**



నిజాంబాద్ జిల్లాకు చెందిన ముప్కాల్ గ్రామస్తుడు G.సాయిలు కు టెక్నికల్ అఫీషియల్స్ గా అవకాశం కల్పించిన తెలంగాణ రాష్ట్ర కబడ్డీ సంఘం. ఈనెల 30 తేదీ నుండి హైదరాబాద్ ఎల్బి స్టేడియం లో జరిగే తెలంగాణ యువ కబడ్డీ ఛాంపియన్షిప్ కు టెక్నికల్ అఫీషియల్స్ గా ఎంపికైన G సాయిలు రేపు బయలుదేరుతున్నట్లు నిజాంబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఏ లింగయ్య కే గంగాధర్ రెడ్డి ఒక ప్రకటన లో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర యువ కబడి చాంపియన్షిప్ కు టెక్నికల్ అఫీషియల్ గా ఎంపిక అయినా జి సాయిలుకి నిజాంబాద్ జిల్లా కబడ్డీ సంగం కార్యవర్గ సభ్యులు ట్రెజరర్ సురేందర్ బొబ్బిలి నరసయ్య శ్రావణ్ రెడ్డి వేల్పూర్ శ్రీనివాస్ బాదుగుణ గంగారెడ్డి బోర్గం గంగారెడ్డి హరిచరణ్ కోచ్ మీసాల ప్రశాంత్ కుమార్ రాజేందర్ రాజ్ కుమార్ అను రాధ జ్యోతి నాగర్జున గంగాధర్ సీనియర్ కబడ్డీ క్రీడాకారులు మరియు అఫీషియల్స్ అనిల్ కుమార్ రాజేశ్వర్ బ్రీజెస్ శ్రీకాంత్ తదితరులు అభినందనలు తెలిపారు.

## గాండ్లపేట్ పెద్దవాగు వద్ద పెరుగుతున్న నీటిమట్టం

**సూర్య మోర్తాడ్**



గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి వాగులు, వంకలు, చెరువులు, తెగిపోవడంతో గాండ్లపేట బ్రిడ్జి పెద్దవాగు వద్ద నీటిమట్టం విపరీతంగా పెరుగుతుంది. మోర్తాడ్ మండలం పరిధి గాండ్లపేట్ గ్రామ శివారులో జాతీయ రహదారికి అడ్డంగా నిర్మించిన బ్రిడ్జి పెద్దవాగు వద్ద వరద నీరు పోటెత్తుతోంది. దీంతో వర్షపు నీరు రోడ్డుపైకి రావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు క్షణక్షణం అప్రమత్తంగా ఉంటూ, ప్రజలకు తగు జాగ్రత్తలు తెలియజేస్తున్నారు. గత 70 సంవత్సరాలు నుండి చూడని, వరద నీరు ఇంత పెద్ద ఎత్తున ప్రవహించడానికి కారణం, ఈ పెద్ద వాగు పై భాగంలో కుంటలు, చెరువులు, తెగిపోవడం వల్ల ఈ పరిస్థితులు తలెత్తుతున్నాయని అధికారులు తెలుపుతున్నారు. ఇదే పరిస్థితి కొన్ని గంటలు కొనసాగితే పరిస్థితి బ్రిడ్జి పక్కన గల గాండ్లపేట్ గ్రామానికి ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని అంచనాలు వేస్తున్నారు. ఎందుకంటే పెద్దవాగు కు అడ్డంగా వరద కాలువ బ్రిడ్జి ఉంది. దీని క్రింద భాగం పట్టుకొని వరద నీరు ప్రవహిస్తోంది. బ్రిడ్జి కింది భాగంలో కేవలం ఒక్క ఫీట్ మాత్రమే కనబడుతోంది. ఇది కూడా పూర్తిగా మూసుకుపోయేలా నీరు ప్రవహిస్తే ఇక పైకి నీరు ప్రవహించే అవకాశం ఉంది. అందుకోసమే పోలీస్ శాఖ సిబ్బంది, మొత్తం బ్రిడ్జి పరిసరాల్లోనే ఉంటూ, ఇటు వాహనదారులకు అటు ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచనలు, సలహాలు, ఇస్తున్నారు. ఇలాంటి పరిస్థితులు ఎప్పుడు చూడలేదని, ఈ ప్రాంత ప్రజలు తెలియజేస్తున్నారు . రెవిన్యూ శాఖతోపాటు అన్ని శాఖల అధికారులు పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తున్నారు. ఏదేమైనా వరద నీటిని చూసి ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు.

## మట్టి గణపతుల పంపిణీ

**సూర్య మోర్తాడ్**




మోర్తాడ్ మండల కేంద్రంలో వినాయక చవితి సందర్భంగా గ్రామస్తులకు లయన్స్ క్లబ్ ఆఫ్ మోర్తాడ్ వారి ఆధ్వర్యంలో మట్టి గణపతులను పంపిణీ చేశారు. ఉదయం 8 గంటల 30 నిమిషాలకు పంపిణీ కార్యక్రమం ప్రారంభమైంది. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ఉచితంగా మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్న విషయం తెలుసుకున్న భక్తులు మట్టి వినాయకులను తీసుకెళ్లడానికి పోటీపడ్డారు. అనంతరం క్లబ్ అధ్యక్షులు పబ్బ సంజీవ్ మాట్లాడుతూ, గత రెండు సంవత్సరాల నుండి మట్టి గణపతులను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఇది మూడవ సంవత్సరం యధావిధిగా మట్టి గణపతులను భక్తులకు అందజేసినట్లు స్పష్టం చేశారు. సేవా కార్యక్రమాల్లో భాగంగా పర్యావరణ పరిరక్షణ కోసం మట్టితో చేసిన గణపతులను మాత్రమే ప్రతిష్టించాలని అక్కడికి వచ్చిన భక్తులకు అవగాహన కల్పించారు. భక్తులు సైతం మట్టి గణపతులను అందజేస్తున్నందుకు గాను లయన్స్ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్ పర్సన్ గోపిడి సత్యనారాయణ, మామిడాల మనోహర్, క్లబ్ కార్యదర్శి ప్రవీణ్, కోశాధికారి నిమ్మ రాజన్న, ప్రోగ్రాం చైర్మన్ ఎలాల భూమారెడ్డి, క్లబ్ సభ్యులు ఎలాల రాజ్ పాల్, సామా శ్రీనివాస్, భోగ ఆనంద్, భోగ లింబాద్రి, కడపటి రాజేశ్వర్, గడ్డం నర్సారెడ్డి, వాంకారి శ్రీనివాస్, సామ జగన్నాథ్, మగ్గిడి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## దంచి కొట్టిన వర్షాలు.. రాకపోకలకు అంతరాయం

**సూర్య బాన్సువాడరూరల్**



గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా చెరువులు, వాగులు పొంగిపొర్లుతున్నాయి.వరద నీరు రహదారులపైకి చేరి రవాణా వ్యవస్థకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. బాన్సువా డ మండలంలోని తాడ్‌కోల్ ,బుడ్మి మధ్య వాగు ఉధృతంగా ప్రవ హించడంతో రాకపోకలు పూర్తిగా నిలిచి పోయాయి. బాన్సువాడ ,బిచ్కుంద, బాన్సువాడ , పిట్లంకు రాకపోకలు నిలిచిపోయాయి.వాహన దారులు ఎక్క డి అక్కడే నిలిచి పోయారు .గంటల తరబడి వాహనాలు కదలలేని పరిస్థితి నెలకొంది.ప్రజలు జలదిగ్బంధంలో ఇరుక్కు పోకుండా స్థానిక పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. వాగులు, వంకలు ఎవరూ దాటేందుకు ప్రయత్నించ వద్దని హెచ్చరికలు జారీ చేశారు. మరోవైపు,వరద ప్రవాహం తగ్గే వరకు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు. వర్షాల ప్రభావంతో గ్రామీణ ప్రాంతాల్లో పంట పొలాలు కూడా నీటమునిగి పోగా,రాబోయే రోజుల్లో మరిన్ని వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తం గాఉండాలని హెచ్చరిస్తున్నారు.

## రాజంపేట రైతు పంట నష్టం ప్రభుత్వ సహాయం కోరుతూ విజ్ఞప్తి

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల కేంద్రానికి చెందిన రైతు చింతల శ్రీనివాస్ తన పొలంలో సాగు చేసిన పంటలు నేల పాలు కావడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. వివరాలలోకి వెళ్తే, శ్రీనివాస్ ఒక ఎకరంలో పసుపు, రెండు ఎకరాలలో మక్కా పంటలను సాగు చేశారు. అయితే ఇటీవల కురిసిన అనిశ్చిత వర్షాలు, వరద నీరు పొలంలో చేరడంతో పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. పెట్టుబడి మొత్తం వృథా కావడంతో కుటుంబ భవిష్యత్తు సంకటంలో పడిందని బాధపడుతున్నారు. రైతు తన వేదనను వ్యక్తం చేస్తూ ప్రభుత్వం నుంచి తక్షణ సహాయం అందించాలని కోరారు. తాను రుణాలు తీసుకుని వ్యవసాయం చేశానని, ఇప్పుడు ఆ రుణాలను తీర్చే మార్గం లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పసుపు పంట పూర్తిగా నేలమట్టం కావడం, మక్కా పంట కూడా ఎండిపోవడం వల్ల ఏకంగా రెండు ఎకరాల భూమి దిగుబడి కోల్పోయినట్లు తెలిపారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలు కూడా రైతు సమస్యను గుర్తించి ప్రభుత్వ అధికారులు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. రైతుల కష్టాలను అర్థం చేసుకొని వెంటనే నష్టపరిహారం చెల్లిస్తేనే వ్యవసాయ కుటుంబాలు నిలదొక్కుకుంటాయని పేర్కొన్నారు.

## బాధితులను పరామర్శించిన మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి

**సూర్య.బీర్కూర్**



బీర్కూర్ మండల కేంద్రంలో గురువారం రోజు బాధిత కుటుంబాలను మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి పరామర్శించారు. గత నాలుగు రోజులు క్రితం మాజీ ఎంపీటీసీ సందీప్ సోదరుడు ప్రదీప్ ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం పై నుండి పడి మృతి చెందడంతో బాధిత కుటుంబాన్ని పరామర్శించి తన సంతాపాన్ని తెలియజేశారు. అలాగే చట్టం పత్రికా విలేకరి గంగరాజులు గత కొంతకాలంగా అనారోగ్యం బారిన పడడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ నాయకుడు దుంపల రాజు ఇటీవల బైపాస్ సర్జరీ జరగడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించి ధైర్యంగా ఉండాలని ఏదైనా అవసరమైనచో తనను సంప్రదించాలని తెలియజేశారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ తిలకేశ్వరి రఘు, మండల పార్టీ అధ్యక్షుడు శంకర్, కాంగ్రెస్ నాయకులు బసవరాజ్, యామరాములు, శశికాంత్ తదితరులు ఉన్నారు.

## వర్ష బాధితులకు రెడ్‌క్రాస్ సొసైటీ సహాయం

**సూర్య బోధన్**



నిజామాబాద్ జిల్లా బోధన్ నర్సాపూర్‌లో భారివర్షం కారణంగా బోధన్ ప్రాంతం అస్తవ్యస్థంగా మారింది. నర్సాపూర్‌లోని ఇండ్లలో వర్షపు నీరు ప్రవేశించింది, నర్సాపూర్ ప్రజలు అసహసం, దిగులుతో బాధపడుతూ కష్టాలు ఎదుర్కొంటు న్నారని తెలిసి శిథిలావస్థలో ఉన్న ఇండ్లను రక్షించేందుకు రెడ్ క్రాస్ సొసైటీ, లయన్స్ క్లబ్ ప్రతినిధులు ముందుకొచ్చారు. 10 ఇళ్ళపై పట్టాలు కప్పారు. బోధన్ పట్టణ పరిస్థితులపై మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ మాట్లాడారు. రెడ్ క్రాస్ సొసైటీ బోధన్ డివిజన్ ప్రెసిడెంట్ భశ్వేశ్వర్ రావు మాట్లాడుతూ నర్సాపూర్ ప్రాంత ప్రజలు అతి భారీ వర్షాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న సామాన్యలకు పది సంవత్సరా లు పనిచేసే త్రైవాన్ పట్టాలు పంపిణీ చేశామన్నారు.. కార్యక్రమంలో బోధ న్ టౌన్, మండల రెడ్ క్రాస్ అధ్యక్షులు కొడాలి కిషోర్, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ శ్రీనివాస్,బోధన్ లయన్స్ అధ్యక్షులు నాగేశ్వరరావు, స్థానికులు సాయికృష్ణ నర్సాపూర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# మండలంలో వర్ష బీభత్సవం, పెద్ద ఎత్తున ఆస్తి నష్టం

**- సహాయ కార్యక్రమాల్లో పాల్గొన్న అధికారులు**

సూర్య- బిక్కనూర్

మండల చరిత్రలోనే బుధవారం తెల్లవారుజాము నుండి సాయంత్రం వరకు 40 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు కావడంతో పెద్ద ఎత్తున ఆస్తి నష్టం సంభవించింది. మండలంలోని చెరువులు పూర్తిగా నిండి అలుగు పారగా, కొన్ని చెరువులు కట్టలు తెగిపోయి పంటలు నీట మునిగాయి. మండలంలోని అన్ని గ్రామాలలో కుంటలు చెరువులు పొంగి ప్రవహించాయి. ముఖ్యంగా మండల కేంద్రంలోని బొబ్బిలి చెరువు పూర్తిగా నిండి కోతకు గురి కావడంతో 44వ జాతీయ రహదారిపై రాకపోకలు పూర్తిగా నిలిపివేశారు. దీంతో కిలోమీటర్ ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. మధ్యాహ్నం ఒకటి గంటల నుండి అర్ధరాత్రి వరకు వాహనదారుల బాధలు వర్ణాన్నితం. పోలీస్ సిబ్బంది వాహనదారులకు పలు సూచనలు చేస్తూ దారి మళ్లించి గురువారం తెల్లవారుజాము వరకు జాతీయ రహదారిపై ఉన్న వాహనాలను



పంపించారు. అలాగే నీటిలో మునిగిన ఇండ్ల యజమానులను సీఐ సంపత్ కుమార్, ఎస్సై ఆంజనేయులు పోలీస్ సిబ్బందితో కలిసి వంద మంది వరకు బాధితులను రక్షించి పునరావాస కేంద్రాలకు తరలించారు. మరోవైపు మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, ఆర్ఐ బాలయ్య, బిక్కనూర్ గ్రామ పంచాయతీ కార్యనిర్వాహణాధికారి మహేష్ గౌడ్ లు ప్రజలను అప్రమత్తం చేస్తూ శిథిలావస్థకు చేరిన ఇండ్లలో నుండి తీసుకువచ్చి స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో ఉంచారు. మండల కేంద్రం నుండి అన్ని గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. దీంతో సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తు పనులను చేపట్టారు. ప్రాథమిక అంచనా ప్రకారం మండలంలో 35 ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్నట్లు, శుక్రవారం దెబ్బ తిన్న ఇండ్ల సంఖ్య వివరాలు తెలిసే అవకాశం ఉంది. అలాగే మండలంలోని రామేశ్వర్ పల్లి శివారులో రైల్వే ట్రాక్ దెబ్బతినడంతో బుధవారం రైళ్లను పూర్తిగా నిలిపివేశారు. అనంతరం మరమ్మత్తు పనులను యుద్ధప్రాతిపాదికన చేపట్టారు. విపత్కర పరిస్థితుల్లో పోలీస్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, వైద్య సిబ్బంది తమ విధులను సక్రమంగా నిర్వహించడంతో ప్రాణ నష్టం తప్పింది. దీంతో అధికారులను మండల వాసులు అభినందించారు.

# ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల, పునరావాస కేంద్రాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**- ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు డాక్టర్ రవీందర్ నాయక్,వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ ఆకస్మిక తనిఖీ**

సూర్య కామారెడ్డి టౌన్

కామారెడ్డి జిల్లాలో భారీ వర్షాల కారణంగా ఏర్పడిన అత్యవసర పరిస్థితులు మరియు ఆరోగ్య శాఖ సంసిద్ధత ఏర్పాట్లను సమీక్షించడానికి గురువారం రోజున రాష్ట్ర వైద్య మరియు ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు డా.రవీందర్ నాయక్, తెలంగాణా వైద్య విధాన పరిషత్ కమిషనర్ డా.అజయ్ కుమార్ కామారెడ్డి లో పర్యటించారు.. ఈ పర్యటన లో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో గల అత్యవసర వైద్య సేవల సదుపాయాల గురించి ఆరా





తీశారు. అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసుకోవాలి ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.ఆరోగ్య శాఖ మంత్రి వర్యుల ఆదేశాల మేరకు ప్రతి మండల స్థాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర స్థాయిలో గ్రామాల వారీగా ప్రత్యేక వైద్య ఆరోగ్య శిబిరాలు ప్రతి రోజు నిర్వహించాలి మరియు ఇట్టి ఆరోగ్య శిబిరాల నివేదికలు రోజు వారీగా ఉన్నతాధికారులకు సమర్పించాలని సూచించారు.హౌసింగ్ బోర్డు కాలనీ , సత్య గార్డెన్ లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రం లో ఆరోగ్య శాఖ తరపున ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించారు. మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దేవునిపల్లి ని సందర్శించి పరిశీలించి మందుల కొరత ఇతర మౌలిక అవసరాల కొరత లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. కామారెడ్డి జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి అని ఆదేశించారు.అధిక వర్షాల వల్ల ఏర్పడే సమస్యల వలన జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ తరపున ఏర్పాటు చేసిన అత్యవసర సేవలు , ఇతర ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ పర్యటనలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శకాధికారి డా.చంద్రశేఖర్ , ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు , వైద్యు సిబ్బంది పాల్గొన్నారు.

# వరద దెబ్బకు కోళ్ల ఫారం కొట్టుకుపోయింది

**- వరద ఉధృతికి కొట్టుకుపోయిన పౌల్ట్రీ ఫ్రాం భారీగా ఆస్తినష్టం**

**- 21 రోజుల 5000 కోడి పిల్లలు ,పౌల్ట్రీ ఫార్మ్ షెడ్ ఇల్లు.. సుమారు 25 లక్షల భారీ నష్టం**

**- నష్టపరిహారం ఇప్పించాలని అధికారులను కోరిన యజమాని**

సూర్య ఎల్లారెడ్డి




గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఎల్లారెడ్డి మండలంలోని కళ్యాణి గ్రామ సమీపంలో ఉన్న కోళ్ల ఫారం భారీ వరదకు కొట్టుకపోయింది. కోళ్ల ఫారం లో 21 రోజుల 5000 కోడి పిల్లలు ,పౌల్ట్రీ ఫార్మ్ షెడ్ ఇల్లు.... నష్టం సుమారు 25 లక్షల భారీ నష్టం జరిగినట్లు కోళ్ళ ఫారం యాజ మానీ పృథ్వీ రాజ్ తెలిపారు. పౌల్ట్రీ ఫార్మ్ సమీపంలో ఉన్న ఒక గదిలో కాపలాదారులు వరదల్లో చిక్కుకోగా మంగళవారం ఎల్లారెడ్డి సిఐ దొరవారి రాజా రెడ్డి, ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురుమ సాయిబాబా, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, రెస్క్యూ టీం సిబ్బంది సహాయంతో అక్కడ పనిచేస్తున్న కాపలాదారులను కాపాడి గట్టెక్కించారు. పౌల్ట్రీ ఫారం పూర్తిగా భారీ వరదకు కొట్టుకుపోవడంతో నేలమట్టమైన పౌల్ట్రీ ఫామ్ రైతు తీవ్ర ఆందోళనలో దిగ్భ్రాంతి గురైయ్యారు . అధికారులతో తనను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.



# మండపాలలో కొలువుతీరిన లంబోదరుడు

సూర్య రెంజల్



మండలంలోని ఆయా గ్రామాలలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని లంబోదరుడుని మండపాలలో ఘనంగా కొలువు దీరాడు. బుధవారం వినాయక చవితి, భారతీయుల అతిముఖ్య పండుగలలో ఇది ఒక పండగ. పార్వతి, పరమేశ్వరుల కుమారుడైన వినాయకుని పుట్టినరోజునే వినాయక చవితిగా జరుపుకుంటారు.భాద్రపదమాసం శుక్ల చతుర్థి మధ్యాహ్న శుభ సమయంలో హస్త నక్షత్రం రోజున చవితి ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. 1892 లో ప్రజా వ్యతిరేక అసెంబ్లీ చట్టం ద్వారా హిందూ సమావేశా లపై బ్రిటిష్ ప్రభుత్వం నిషేధాన్ని విధించింది. భారతీయ స్వాతంత్ర్య సమర యోధుడు లోకమాన్య బాలగంగాధర్ తిలక్, బ్రిటీష్ వారిపై భారత స్వాతంత్ర్యోద్యమం మద్దతుగా ప్రజలందరిలో జాతీయ స్ఫూర్తి రగిలించే ఏ చిన్న అవకాశాన్ని వదిలిపెట్టలేదు. దేశవ్యాప్తంగా అందరినీ ఒక్కటి చేసే సంకల్పంతో ఇప్పుడు నిరంతరంగా సాగుతున్న గణపతి ఉత్సవాలు, శివాజీ ఉత్సవాలు మొదటిసారిగా ప్రారంభించి సాధించాడు. వినాయక చవితి రోజు లంబోదరుడికి 21 రకాల ప్రకృతి ఆకులను అయినటువంటి వాటిని సమర్పించి, ఇష్టమైనటువంటి పిండివంటలను ప్రత్యేకంగా తయారు చేసి నైవేద్యాలను సమర్పిస్తారు.

# నేలకొరిగిన భారీ వృక్షం

సూర్య వేల్పూర్



వేల్పూర్ అమీనాపూర్ దారిలో భారీ వృక్షం నేలకొరిగింది. దీనివల్ల కొద్దిసేపు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వెనువెంటనే స్పందించిన పోలీసులు దగ్గర ఉండి వృక్షాన్ని రోడ్డుపై నుండి తీసివేయించి రాకపోకలను పునరుద్ధరించారు.

# తిమ్మాపూర్ చేరువు కట్ట సమస్య తెలుసుకున్న మాజీ మునిస్పల్ చైర్మన్ కుడుములు సత్యనారాయణ

సూర్య ఎల్లారెడ్డి



ఎల్లారెడ్డిలో భారీ వర్షాల కారణంగా తిమ్మాపూర్ చేరువు కట్ట తెగిపోవడంతో గ్రామాన్ని సందర్శించి అనంతరం మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ తిమ్మాపూర్ వాగును పరిశీలించారు. గ్రామస్తులతో మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ తో చరవాణి లో మాట్లాడించి గ్రామస్తులకు భరోసా కల్పించారు. రైతులు అధైర్యపడవద్దని, పంట నష్టం జరిగిన వారికి తగిన నష్టపరిహారం అందేలా అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే మదన్ మోహన్ హామీ ఇచ్చారు. మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ మాట్లాడుతూ, గ్రామస్తులు ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే తెలియజేయాలి, నేను 24 గంటలు అందుబాటులో ఉంటాను. గ్రామ ప్రజలు ధైర్యంగా ఉండాలి అని భరోసా నిచ్చారు. ఈ పర్యటనలో తహసీల్దార్ ప్రేమ్ కుమార్, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ సామెల్, మాజీ సొసైటీ చైర్మన్ బొండ్ల సాయిలు, ఎల్లారెడ్డి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజర్ ఖాద్రి, కాంగ్రెస్ నాయకులు సంతోష్ కుమార్, అలాగే గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింహులు, గ్రామ మాజీ సర్పంచ్ రవి, శ్రీనివాస్ గౌడ్, సాయిబాబా, సంగమేశ్వర్, దుంపల లక్ష్మణ్, రత్నయ్య, శంకర్, గోపాల్, చెవ్వ గంగారాం, వినయ్, చాకలి సిద్దూ తదితరులు పాల్గొనీ తమ సమస్యలను వివరించారు.

# రాజంపేట యువ డాక్టర్ మృతిపై సంతాపం

సూర్య రాజంపేట



రాజంపేట మండల కేంద్రంలోని డాక్టర్ ఇప్పకాయల వినయ్ 30 సంవత్సరాల యువకుడు భారీ వర్షానికీ అతని ఇంటివద్దే గోడ కూలి మృతి చెందడంతో కామారెడ్డి మాజీ శాసన సభ్యులు గంపగోవర్ధన్ రాజంపేట వెళ్లి కుటుంబ సభ్యుల్ని ఓదార్చి అంత్యక్రియల్లో పాల్గొనడం జరగింది.గోవర్ధన్ వెంట BRS సీనియర్ నాయకులు నల్లవేలీ అశోక్. మోహన్ రెడ్డి. రమేష్. బాలయ్య. సిద్దిరములు. స్వామి. రాజిరెడ్డి. రవి. ఉన్నారు

# భారీ వర్షాల నేపథ్యంలో

**- అధికారులకు ఎమ్మెల్యే పలు సూచనలు**

సూర్య బోధన్

గత రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మాజీ మంత్రి, బోధన్ శాసనసభ్యులు పి సుదర్శన్ రెడ్డి ప్రతి నిమిషం, ప్రభుత్వ, అధికారులతో, సంప్రదింపులు జరుపుతున్నారు. అలాగే ముఖ్య విషయం ఏమిటంటే కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. అలాగే ఇటు విద్యుత్ అధికారులు, ఎమ్మార్వో, సబ్ కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ వివిధ నాయకులు ప్రజలతో అందుబాటులోనే ఉన్నారు, ప్రజలు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముందస్తు,చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు.

# వాహనదారులకు అల్పాహారాన్ని అందించిన కాంగ్రెస్ నాయకులు

సూర్య- బిక్కనూర్



మండలంలో కురిసిన అతి భారీ వర్షాలకు 44వ జాతీయ రహదారిపై బుధవారం నుండి గురువారం వరకు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయి వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకొని టిపిసిసి జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై వాహన దారులకు గురువారం ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సూచనల మేరకు ఆపత్కాలంలో ఉన్న ప్రతి ఒక్కరిని ఆదుకోవా లని ఉద్దేశంతో పార్టీ కార్యకర్తలు నాయకులు సహాయక చర్యల్లో పాల్గొన్నార ని వివరించారు. గ్రామాలలో ప్రజలు ఏవైనా ఇబ్బందులు పడితే స్థానిక నాయకులకు సమాచారం అందించి వారిని పార్టీ నాయకులు పునరావ్యాస కేంద్రాలకు తరలించినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాన్సువాడ నియోజకవర్గంలో రాజకీయ వేడి

## - మంటలు రేపిన బాజిరెడ్డి వ్యాఖ్యలు



సూర్య బాన్సువాడ. నియోజకవర్గ రాజకీయాల్లో మళ్లీ వేడి రగులుతోంది. బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఆర్టీసీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ గురువారం బాన్సువాడ పట్టణ శివారులోని ఎస్ఎంబీ ఫంక్షన్ హాల్లో జరిగిన సమావేశంలో చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా చర్చనీయాం శమయ్యాయి. కార్యకర్తలకు గట్టి హామీ..గోవర్ధన్ మాట్లాడుతూ, పార్టీ కోసం అండగా నిలబడ్డ ప్రతి ఒక్క కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడు కుంటాను. మీ కష్టం, మీ త్యాగం ఎప్పటికీ వృథా కాబోదు అన్నారు. కార్యకర్తల కృషిని గుర్తించి వారిని ముందుకునడి పించేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని స్పష్టం చేశారు.పోచారం పై తీవ్రస్థాయి విమర్శలు.. పోచారం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరడంపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దయతోనే బాన్సువాడలో వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరిగాయి.కానీ అవన్నీ తన కృషి వల్లే జరిగాయని గొప్పలు చెప్పుకున్న పోచారం, కాంగ్రెస్‌లో చేరిన తర్వాత ఒక పైసా నిధులు తెచ్చారా ప్రజలకు సమాధానం చెప్పాలని గోవర్ధన్ సవాలు విసిరారు.తిమ్మాపూర్ వెంకన్న సాక్షిగా ,కేసీఆర్ సమక్షంలో తాను బతికినంతకాలం ఆయనకు అండగా ఉంటానని చెప్పిన పోచారం, ఇప్పుడు కాంగ్రెస్‌లో చేరి అబద్ధాల రాజకీయాలు చేస్తున్నారనీ ఆరోపించారు. రాబోయే కాలంలో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. అధికార దుర్వినియోగం చేస్తే ఉపేక్షించము.. కార్యకర్తలను పోలీసులు, రెవిన్యూ అధికారులు ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదని అన్నారు. మేము మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎంతటి వారైనా ఉపేక్షించేదిలేదన్నారు. ఇబ్బందులకు గురి చేసిన వారిని గుర్తుపెట్టుకుంటామన్నారు. బీఆర్ఎస్ వైపు ప్రజల దూకుడు.. బాన్సువాడ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున వలసలు జరుగుతున్నాయని, త్వరలోనే ఇంతటి కంటే రెండింతల మంది కార్యకర్తలతో తెలంగాణ భవన్‌కి వెళ్లి బీఆర్ఎస్‌లో చేరతారని గోవర్ధన్ ధీమా వ్యక్తం చేశారు. నాయకులు, కార్యకర్తలు అధైర్య పడకుండా పార్టీ బలోపేతానికి కృషిచేయాలన్నారు.కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్, ఎలమంచిలి శ్రీనివాస రావు,అంజి రెడ్డి, మోచి గణేష్, సాయిబాబా, బోడ చందర్, శివ సూరి, రమేష్ యాదవ్, నర్సింలు గౌడ్ , నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోటరీ అద్వర్యం లో వరద బాధితుల కు సహాయం

సూర్య కామారెడ్డి టౌన్



రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు,వరదల్లో చిక్కుకున్న ప్రజలకు ఆహారం,త్రాగు నీటిని కొత్త బస్ స్టాండ్,రైల్వే స్టేషన్, జీ ఆర్ కాలనీ, నేషనల్ హై వే లో చిక్కుకున్న ప్రయాణికులకు దాదాపు 500 మందికి పైగా ఈ ఆహారపు పొట్లాలు మరియు త్రాగు నీటిని అందించడమే కాకుండా రోటరీ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ జైపాల్ రెడ్డి గారి నేతృత్వంలో జాతీయ రహదారిపైన చిక్కుకున్న ట్రాఫిక్ క్లియరెన్స్ కు పోలీస్ శాఖకు సహకరించడం జరిగింది. ఈ సందర్భంగా రోటరీ అసిస్టెంట్ గవర్నర్ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అత్యవసరం అయితే తప్ప ప్రజలు బయటకు రాకూడదని,వీలైనంత సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని వారు సూచించారు. ఈ ఆహార పొట్ల తయారీలో సహకరించిన ఆర్ కే విద్యా సంస్థలకు,వాకర్ అసోసియేషన్ ప్రతినిధులకు రోటరీ క్లబ్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ ట్రెసరర్ వెంకటరమణ, పాస్ట్ ప్రెసిడెంట్ రాజనర్సింహ రెడ్డి, రోటరియన్స్ సుధాకర్, నవీన్, దత్తాత్రి, సుధాకర్ రావు, రాజేశ్వర్ రావు,శివాజీ రావు,నాగరాజు,విజయ్ కుమార్ ,స్వామి తదితరులు పాల్గొన్నారు

## భారీ వర్షానికి విద్యుత్ అంతరాయం లేకుండా చూస్తాం

### -సిబ్బంది ప్రాణాలను లెక్కచేయకుండా విద్యుత్ పనులు చేస్తున్నారు - ఎస్ ఈ

సూర్య కామారెడ్డి టౌన్



కామారెడ్డి జిల్లాలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి ఎక్కడికక్కడ విద్యుత్ సిబ్బందితో ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతరాయంగా 24/7 ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విద్యుత్ సరఫరా చేస్తున్నామని ఎస్ ఈ శ్రవణ్ కుమార్ సూర్య ప్రతినిధితో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి పట్టణంతోపాటు చుట్టుపక్కల గ్రామాలు ఎల్లారెడ్డి బాన్సువాడ జుక్కల్ ప్రాంతాలలో విద్యుత్ వినియోగదారులకు ఎలాంటి అంతరాయం కలగకుండా  విద్యుత్ షాక్ లకు గురికాకుండా ఒక్క ప్రాణ నష్టం జరగకుండా నిరంతరాయంగా ట్రాన్స్ఫార్మర్లు ఫెయిల్ అయిన వెంటనే వాటి స్థానంలో నూతన ట్రాన్స్ఫార్మర్ను బిగించి విద్యుత్ సరఫరా చేయడంలో విజయం సాధించామని ఆయన తెలిపారు. తమ సిబ్బంది గత మూడు రోజులుగా ఆన్ డ్యూటీ లో ఉండి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా చూసినందుకు తమ విద్య సిబ్బందిని అభినందిస్తున్నాను తెలిపారు. కలెక్టర్ గారి ఆదేశాల మేరకే నిద్రాహారాలు మాని తనతోపాటు ఇతర సిబ్బంది సహకరించినందుకు వారిని అభినందించారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - తాహసిల్దార్ వెంకటరమణ

సూర్య- నవీపేట్



అల్పపీడన ప్రభావంతో బుధవారం సాయంత్రం నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో గురువారం తహసిల్దార్ వెంకటరమణ రెవెన్యూ సిబ్బందితో కలిసి గోదావరి నది తో పాటు పరివాహక ప్రాంతాలైన కోస్లి, యంచ, అల్జాపూర్, నందిగాం గ్రామాలను పరిశీలించారు. భారీ వర్షాలు నేపథ్యంలో గోదావరి నది ఉప్పొంగి ప్రవహిస్తుండడంతో పరివాహక ప్రాంతాలైన కోస్లి, యంచ, అల్జాపూర్, నందిగాం, బినొల, నాళేశ్వర్, జన్నేపల్లి గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గోదావరి నది వరద నీరు పంట పొలాలలో చేరడంతో పంటలు నీట మునిగాయి. వరద నీరు రోడ్డుపై నుండి ప్రవహిస్తుండడంతో యంచ, అల్జాపూర్. బినోల, నందిగాం గ్రామాల మధ్య రోడ్డును మూసివేసి రాకపోకలను నిలిపివేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. భారీ వర్షాల ప్రభావం కొనసాగుతున్న నేపథ్యంలో రాబోయే 48 గంటలలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిందని అన్నారు. ప్రజలకు నష్టం కలిగే ప్రాంతాలను గుర్తించామని, ఆ ప్రాంతాలలో చెరువులు, కుంటలు, మాటు కాలువలు మరియు గోదావరి నది పరివాహక ప్రాంత ప్రజల తో పాటు యంచ, అల్జాపూర్, బినొల, నందిగాం గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయడం జరిగిందని అన్నారు. ఆయనతో పాటు ఆర్ఐ నరేష్, కాంగ్రెస్ నాయకులు ధర్మాజీ, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ఎస్ లో పలువురు చేరిక

సూర్య నసురుల్లాబాద్.



బాన్సువాడ డివిజన్ కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతం కొనసాగుతోంది.గురువారం మాజీ ఆర్టీసీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే,బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బాజిరెడ్డి గోవర్ధన్ సమక్షంలో కాంగ్రెస్,బీజేపీ పార్టీలనుండి పలువురు పార్టీలో చేరారు. నసురుల్లాబాద్ మండలానికి చెందిన పలు గ్రామాల నాయకులు,కార్యకర్తలుగులాబీ కండువా కప్పు కున్నారు. నసురు ల్లాబాద్,మైలారం, నెమలి,రాములగుట్ట,నాచుపల్లి,అంకోలు గ్రామాలకు చెందిన సుమారు 80 మంది నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. ఎస్సీ సెల్ మాజీ మండల అధ్యక్షుడు మామిడి భూమయ్య,మెక్కా సాయి, పెరక కృష్ణరాజు, సంతోష్,గంగారం,సాయిలు తదితరులు పార్టీ తీర్థం పుచ్చు కున్నారు .కార్యక్రమంలో మండల నాయకులు నరసింహులు గౌడ్, టేకుర్ల సాయి,అల్లం రాములు, శేఖర్, దొంతి భాస్కర్, పోచయ్య,సాయిలు తదితరులు పాల్గొన్నారు.బాజిరెడ్డి గోవర్ధన్ ఈ సందర్భం గా మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ పట్ల ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందని,అభివృద్ధి పథంలో ముందుకు సాగడానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

## శిథిలావస్థల ఇంటి లో ఉన్న ప్రజలు పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలి

### -తహసిల్దార్ భుజంగరావు

సూర్య,బీర్కూర్



బీర్కూరు మండల కేంద్రంలో గత రెండు రోజుల నుండి కురుస్తున్నటు వంటి భారీ వర్షాల కారణంగా కూలి పోయే ప్రమాదంలో ఉన్నటువంటి ఇండ్ల నుం డి ప్రజలు పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని తాహసిల్దార్ భుజరంగా రావు తెలియజేశారు. మంజీరా పరివాహక గ్రామాలైన దామరంచ, చించోల్లి,కిష్టాపూర్, గ్రామా లను అధికారుల బృందం పర్యవేక్షించి గ్రామస్తులకు పలు సూచనలను చేశారు. గ్రామ కార్యదర్శులు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు పర్యవే క్షిస్తూ తెలియజేయాలని ఆయన తెలిపారు. రైతులు వరద నీరు తగ్గేంతవ రకు పొలాలకు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని, భారీ వర్షాల వలన గ్రా మంలోని కరెంటు స్తంభాలకు దూరంగా ఉండాలని, రోడ్లు ఎక్కడికక్కడ తెగిపోయిన పరిస్థితి ఉన్నందువలన ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని ఆయన తెలిపారు . ముందు జాగ్రత్తగా గ్రామాల్లో ఉన్నటువంటి పాఠశాల లను మరియు అంగన్వాడీ భవనాలను పునరావాస కేంద్రాలుగా ఏర్పాటు చేశామని తెలిపారు. ఆయన వెంట ఎంపీడీవో మహబూబ్, సూపరింటెం డెంట్ భాను ప్రకాష్, డిప్యూటీ తాహసిల్దార్ రవికుమార్, ఆర్ఐ విజయ్ కుమార్, ఇరిగేషన్ ఏఈ గజానంద్ మరియు ఆయా గ్రామపంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## భారీ వర్షాలకు నీట మునిగిన ప్రభుత్వ కార్యాలయాలు

సూర్య కమ్మర్ పల్లి



కమ్మర్ పల్లి మండల కేంద్రంలో ఎడతెరిపి లేకుండా గత మూడు రోజులుగా భారీగా కురుస్తున్న వర్షాలకు కమ్మర్ పల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు,నీట మునిగాయి. గురువారం కస్తూర్బా బాలికల పాఠశాలలో భారీగా వరద నీరు చేరి పరిసరాలు మొత్తం నీట మునిగిపోయాయి.పోలీస్ స్టేషన్లో భారీగా వరద నీరు నిండిపోయి చెరువుని తలపిస్తుంది. మండల కేంద్రంలోని ఉప్లూర్ రోడ్డు వరద కేనాల్ వద్ద గల రోడ్డు కల్వర్టు వరద నీటి ప్రవాహానికి కోతకు గురై రోడ్డు సగ భాగం కొట్టుకుపోగా ప్రమాదం అంచున ప్రయాణి కులు ప్రయాణం చేస్తున్నారు. అత్యవసరం ఉంటే తప్ప ప్రజలు బయటకు రాకూడదని అధికారులు సూచించారు..

## కమ్మర్ పల్లిలో కోతకు గురైన రోడ్లను పరిశీలించిన సబ్ కలెక్టర్

సూర్య కమ్మర్ పల్లి



గౌరవనీయులైన సబ్ కలెక్టర్ ఆర్మూర్ అభిగ్యాన్ మల్వియా కమ్మర్పల్లి నుండి ఉప్పులూరు రోడ్డు మధ్యలో ఉన్న కల్వర్ట్ సగ భాగం కోతకు గురైన దానిని పరిశీలించారు,వెంట ఎంపీడీవో, ఎంఆర్ఓ, ఎంపిఓ పంచాయతీ సెక్రెటరీ గ్రామ పంచాయతీ సిబ్బంది ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.తగు చర్యల గురించి అప్రమతంగా ఉండి ప్రజలకు ఎలాంటి,సమస్య ఇబ్బందులు లేకుండా అందుబాటులో ఉండాలని భారీ వర్షాల కారణంగా ప్రయాణికులు జాగ్రత్త, వహించాలని ముఖ్యంగా పెద్ద వాహనాలు ఇటు మార్గాన ప్రయాణించకూడదని, చుట్టుపక్క గ్రామ ప్రజలు అత్యవసరం అయితే తప్ప ఇటు మార్గాన వెళ్లే ప్రయాణికులు జాగ్రత్తగా ప్రయాణించాలని తగు విషయాల గురించి మండల అధికారులకు సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మల్వియా సూచించారు.

## రామాలయం వద్ద మండపం ప్రారంభం

సూర్య మాక్లూర్



మండలంలోని గుంజిలి గ్రామంలో రామాలయం వద్ద దాతల సహకారంతో నిర్మించిన మండపాన్ని గ్రామస్తులు ప్రారంబించారు.ఈ మండపాన్ని దాతలు అందించిన 3.5 లక్షలతో నిర్మించడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు.ఈ కార్యక్రమంలో రామాలయ కమిటీ ఛైర్మెన్ గోపు రంజిత్ కుమార్,మాజీ వైస్ ఎంపీపీ అడెండర్,గ్రామస్తులు శంకర్,ఒడ్డేన్న,గోపు గోపి,మహేష్, సాయన్న, గంగయ్య,విఠల్,రమేష్,సంపత్,తదితరులు పాల్గొన్నారు.

# నాగిరెడ్డిపేట్ లో భారీ వర్షం... అంతా జలమయం...

**- పోచారం ప్రాజెక్టుకు తప్పిన ప్రమాదం - వరద ఉద్ధృతికి ధ్వంసమైన రోడ్లు - నిలిచిపోయిన రాకపోకలు**

**- ముంపుకు గురైన పంటలు ,ఆందోళనలో రైతులు**

**సూర్య, నాగిరెడ్డి పేట్**

నాగిరెడ్డిపేట్ మండలంలో రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షంతో అంతా జలమయమైంది. వరద నీటి వల్ల పంటలు నీట మునిగాయి. రహదారులు ధ్వంసమయ్యాయి. పోచారం ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు రావడంతో ప్రాజెక్టు గేట్ల వద్ద మట్టి కోతకు గురైంది. మట్టి కోతకు గురైనప్పటికీ ప్రాజెక్టుకు మాత్రం ఎలాంటి నష్టం జరగలేదు. దీంతో ప్రాజెక్టు పరిసరాల గ్రామాలకు చెందిన ప్రజలు, అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. గతంలో ఎన్నడూ లేనంతగా రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా బుధవారం ప్రాజెక్టులోకి 1 లక్షా 82 వేల 094 క్యూసెక్కుల వరద నీరు రావడంతో ప్రాజెక్టు కట్టపై నుంచి భారీగా వరద నీరు దిగువ వెళ్లింది. ప్రాజెక్టులోకి వచ్చిన భారీ





వరద ఉద్ధృతికి ప్రాజెక్టు కట్ట వద్ద ప్రక్కన ఉన్న మట్టి కొట్టుకుపోయి కోతకు గురైంది. దీంతో ప్రాజెక్టుకు ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని అధికారులతో పాటు, ప్రాజెక్టు పరిసరాల గ్రామాల ప్రజలు భయాందోళన చెందారు. ప్రాజెక్టు లోకి బుధవారం రాత్రి నుంచి వరద తగ్గడంతో ప్రాజెక్టుకు ఎలాంటి ప్రమాదం జరగలేదు. దీంతో అధికారులు పరిసరాల గ్రామాల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. మండలంలోని బంజారా గ్రామం వద్ద ప్రధాన రహదారిపై నుంచి వరద నీరు ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. పోచారం ప్రాజెక్టు వద్ద జిల్లా సరిహద్దు ప్రాంతంలో గల వరద ఉధృతికి ప్రధాన రహదారిపైన ఉన్న బ్రిడ్జి వరద ఉధృతి కి ముంపుకు గురై బ్రిడ్జి వద్ద రోడ్డు కోతకు గురైంది. దీంతో కామారెడ్డి, మెదక్ రెండు జిల్లాల మధ్యన రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. మండల కేంద్ర సమీపంలో గోపాల్ పెట్, ఎల్లారెడ్డి ప్రధాన దారిపై భారీ వరద నీరు చేరడంతో పూర్తిగా రాకపోకలు నిలిచిపోయాయి, మండలంలో పలు గ్రామాల్లో నిలిచిపోయిన రాకపోకలు మండలంలోని నాగిరెడ్డిపేట గ్రామ శివారులో పటేల్ చెరువు కట్ట తెగిపోవడంతో భారీగా వరద నీరు గ్రామంలోకి ప్రవేశించింది. దీంతో కల్వేట్ పూర్తిగా ధ్వంసమై గ్రామానికి రాకపోకలు నిలిచిపోయాయి.జప్తి జానకంపల్లి ఊరుచెరువు వరద నీరు ఉద్ధృతంగా ప్రవహించడంతో బొల్లారం జానకంపల్లి గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోగా,తాండూరు రెడ్డికుంట చెరువుకట్ట భారీ వర్షాలకు తెగిపోవడంతో సుమారు 40 ఎకరాల పంట నాగన్నయ్య చెరువు అలుగు పొంగిపొర్లడంతో నీట మునిగిందని గ్రామస్తులు తెలిపారు. తాండూరు%–%వెంకంపల్లి ప్రధాన రహదారిపై వరద చేరి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, మండల కాంగ్రెస్ నాయకులతో ఫోన్ ద్వారా మండల పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# ఎల్లారెడ్డి నియోజకవర్గంలో జలప్రళయం

**- ఆయనకు వానతో పనిలేదు - ప్రజల శ్రేయస్సే ముఖ్యం ...!**

**- ముంపుకు గురైన ప్రాంతాల్లో బాధితులను ఓదారుస్తూ ధైర్యం చెప్పిన బారాస మాజీ ఎమ్మెల్యే జాజల సురేందర్**

**సూర్యఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ అతి భారీ వర్షానికి వేల ఎకరాల్లో పంట నష్టం కలిగి జల ప్రళయం సంతరించుకుంది.పలు గ్రామాల్లో రోడ్లు కుంటలు ధ్వంసమై ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని రెండు రోజుల నుండి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఎల్లారెడ్డి నియోజక వర్గంలోని పలు గ్రామాల్లో సందర్శిస్తూ ప్రజల బాగోగులను తెలుసుకుంటున్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని ఎల్లారెడ్డి లింగంపేట, నాగిరెడ్డిపేట్ మండలాల్లో చెరువులు కుంటలు కొట్టుకపోయిన పరిసర ప్రాంతాల్లో మాజీ





ఎమ్మెల్యే జాజాల సురేందర్ నేరుగా ద్విచక్ర వాహనంపై పలువురు నాయకులతో వెళ్లి ప్రజలకు ధైర్యం నింపారు. ప్రభుత్వం తరపున తగిన సహాయమందే విధంగా బిఆర్ఎస్ పార్టీ తమకు అండగా ఉంటుందని తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సిరిసిల్ల నియోజకవర్గం లో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మాట్లాడుతూ, నష్టపోయిన రైతులకు ఎకరానికి 25 వేల రూపాయలు పంట నష్టం , పేదల ఇల్లు కూలిపోయిన బాధిత ప్రజలకు ఇందిరమ్మ ఇండ్ల కింద ఇల్లు మంజూరు నష్టాన్ని దగ్గర ప్రతిఫలం చేకూర్చే విధంగా బిఆర్ఎస్ పార్టీ, ప్రయత్ని స్తుందని ఆయన అన్నారు. లింగంపేట్ మండ లంలోని శెట్పల్లి ఏక్కపల్లి సజ్జనపల్లి, పొల్కంపేట్ చౌదరి చెరువుకు గండి పడి చెరువులో నీళ్లు కాలి వందల ఎకరాలు పంట నష్టం,కాన్నాపూర్ బ్రిడ్జి, పోతాయిపల్లి అల్లూరమ్మ ప్రాంతంలో బ్రిడ్జి కొట్టుకపోయి గ్రామాల్లోకి నీరు చేరింది. లింగం పేట్ పెద్దవాగు ప్రమాద మంచున ఉదృతంగా ప్రవహిస్తుంది.లింగంపల్లి ఖుర్దు ప్రాంతంలో కేకవై రోడ్డు పైన బ్రిడ్జి తెగిపోయి ఎల్లారెడ్డి కామారెడ్డి రాకపోకలకు ఇబ్బంది కలిగింది.చెరువులు తెగి సుమారు వేల ఎకరాల్లో పంట నష్టం జరిగి ఉంటుందని జాడ లేని అధికారుల పట్ల మాజీ ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే వెంట పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి పట్టణం కుంభవృష్టితో పలు ప్రాంతాలు

**కామారెడ్డి**

నీట మునిగాయి, పలు కాలనీల లో ఇళ్లలోకి నీరు చేరడంతో పండుగ వాతావరణమే లేకుండా పోయింది, దూర ప్రాంతాల నుండి గమ్యానికి చేరడంలో పూలు తోబుట్టువులు ఇంటికి చేరడం చాలా ఇబ్బంది అయింది కొందరు పక్క గ్రామా లలో విడిది చేయాల్సి వచ్చింది ఎట్టకేలకు చిట్టచివరికి అర్ధరాత్రి వరకు గణనాథులను తీసుకురావడం కొలువు తీర్చడంలో ఆ యొక్క మండప కమిటీలు ఎంతో శ్రమకూర్చి వినాయకుని ప్రతిష్ట చేసి ప్రత్యేక పూజలు చేసి భజనలు చేసి మమ్మల్ని క్షేమంగా చూడాలని వేడుకోవడం జరిగింది



## కుర్తి బ్రిడ్జిని పరిశీలించిన సబ్ కలెక్టర్

**సూర్య పిట్లం**

నిజాంసాగర్ ప్రాజెక్టు 24 గేట్లు ఎత్తివేయడంతో పిట్లం మండలంలోని కుర్తి గ్రామం వద్ద హై లెవెల్ బ్రిడ్జీపై నీరు ప్రవహిస్తోంది. ప్రవాహం పెరుగుతుండడంతో గురువారం బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి కుర్తి హై లెవెల్ బ్రిడ్జిని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. అధికార యంత్రం ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ఎవరు కూడా ఇంట్లో నుంచి బయటకు రావద్దని, బ్రిడ్జి దాటే ప్రయత్నం చేయరాదని అన్నారు. ఆమె వెంట తహశీల్దార్ రాజ నరేందర్ గౌడ్, ఎంపీడీవో రఘు, ఆర్ ఐ శితల్ తదితరులున్నారు.



## నేడు ఓటర్ లిస్ట్ ప్రదర్శన

**సూర్య వేల్పూర్**

రాబోయే స్థానిక ఎన్నికల కొరకు ప్రభుత్వం సమయతమవుతున్న వేళ గ్రామాల్లోని ఓటు హక్కు వినియోగించుకునే భాగంగా ప్రతి గ్రామంలోని ఓటర్ లిస్టును గ్రామపంచాయతీలో ప్రదర్శించబడుతుందని ఎంపీడీవో బాలకిషన్ తెలిపారు . ఈ ఓటర్ లిస్ట్ లో పేరు లేనివారు గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శుల కు తెలియజేసి ఎంపీడీవో కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లయితే మళ్లీ ఓటు నమోదు చేస్తామన్నారు. ప్రతి ఒక్కరు తమ ఓటును సరిచూసుకోవాలని తెలిపారు.

## బాధితుల ప్రాణాలను కాపాడిన రిస్క్ టీం

**సూర్య రెంజల్**

:మండలంలోని కందకుర్తి త్రివేణి సంగమ గోదావరి ఉధృతంగా ప్రవహిస్తూ ఉప్పెనగ త్రివేణి సంగమ ప్రాంతమంతా జలమయంతో నిండిపోయింది. గోదావరి నది తీరాన ఉన్నటువంటి సీతారాం త్యాగ మహారాజ్ ఆశ్రమం వద్ద ఆలయం చుట్టూ నిండుకుండ లాగా నీటితో ఉండడంతో ఆలయంలో ఉన్నటువంటి సాధువులు, భక్తులను రిస్క్ టీం శాఖ వారితో వారిని బయటకు తీసుకురావడం జరిగినట్లు సబ్ కలెక్టర్ వికాస్ మాతో తెలిపారు. ఉదయం నుండి వారికి ఎటువంటి సౌకర్యం లేకపోవడంతో రెవెన్యూ మరియు పోలీస్ శాఖ సంబంధిత అధికారులతో కలిసి వారి ప్రాణాలను కాపాడడం జరిగిందని తెలిపారు. ఈ రిస్క్ ఆపరేషన్లు బోధన్ ఏసీపీ శ్రీనివాస్, తహసిల్దార్ శ్రావణ్ కుమార్, రూరల్ సీఐ విజయబాబు, ఎంపీడీవో కమలాకర్, ఎస్సై చంద్రమోహన్, ఎంపిఓ, పంచాయతీ కార్యదర్శి, వివిధ శాఖల అధికారులు గ్రామస్తులు ఉన్నారు.



## బీబీపేట చెరువుకు గండి

**సూర్యా బీబీపేట్**

మండల కేంద్రంలో గల పెద్ద చెరువు గత రెండు రోజుల నుంచి భారీ వర్షం కురుస్తుందన ఎగువ నుండి భారీగా వరద నీరు చెరువు లోకి పెద్ద ఎత్తున నీరు వస్తుంది. చెరువు మత్తడి ఎన్నడు లేని విధంగా బ్రిడ్జి పైనుండి 5 అడుగుల మేర నీరు ప్రవహించింది . ఈ ప్రవాహం కు బ్రిడ్జి దెబ్బతీయడం వల్ల రాకపోకలు నిలిపివేయడం జరిగింది.అనంతరం చెరువుకు గండి పడింది ఈ యొక్క గండివలన ముంపు గ్రామాలు షేర్ బీబీపెట్ తూజల్పూర్,నస్కల్ నందగోకుల్ గ్రామాలను అధికారులు మరియు పోలీసులు ముంపు గ్రామాలను అలర్ట్ చేయడం జరిగింది . వారిని ఎత్తైన ప్రదేశంలో ఉండాలని హెచ్చరించారు. చెరువు వద్ద కు నాయకులు, గ్రామ ప్రజలు,రైతులు, యువత పెద్ద ఎత్తున తరలివచ్చి చెరువు కట్టకు గండి ప్రదేశంలో కి చేరుకొని సిమెంట్,మట్టి, ఇసుక, రాళ్లను తీసుకొచ్చి గండిని పూడ్చడం జరిగింది. ఇరిగేషన్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది. చెరువు గండి తగ్గ ముఖం పట్టడంతో ముంపు గ్రామాలు ఊపిరి పీల్చుకున్నారు.



## భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు జరుపుకోవాలని

**- ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ రాజశేఖర్**

**సూర్య ఆర్మూర్**

గణేష్ ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్ ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ ఈరవత్రి రాజశేఖర్ అన్నారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి గ్రామంలో శ్రీ కృష్ణ యాదవ్స్ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణేష్ మండపంలో ప్రత్యేక ఆహ్వానితునిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత దేశానికి ఎంతో అవసరమని, ఇలాంటి గణేష్ ఉత్సవాలను జరుపుకోవడం అభినందనీయమన్నారు. అనంతరం మండపంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యాదవ్స్ యూత్ అధ్యక్షుడు సాయన్న ఆధ్వర్యంలో రాజశేఖర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు అశోక్ యాదవ్, నవీన్ యాదవ్, మాణిక్యం యాదవ్, సంతోష్ యాదవ్, శ్రీకాంత్ యాదవ్, రాజు యాదవ్, వినోద్ యాదవ్, సంతోష్ యాదవ్, అర్గుల్ సురేష్, డిష్ రాంప్రసాద్, సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.



# నేడు తెలుగు భాష దినోత్సవం

### - తెలుగునుప్రేమిద్దాం,లాలిద్దాం,ప్రోత్సహిద్దాం!

**సూర్య కామారెడ్డి టౌన్**



అమృతం మన తెలుగు తేనెలొలుకు తియ్యదనం! నేడు తెలుగు భాష దినోత్సవంతల్లి మొదటి గురువు ,అమ్మ ద్వారానే చిలిపి చిలిపి మాట లతో తల్లి ప్రేమలో నేర్చుకునేభాషే. గురువారం రోజున తెలుగు భాష దినోత్సవం. ప్రపంచంలో వెయ్యి భాషలు ఉన్నాయి. మన దేశం లోనేఅనేక భాషలుఉన్నాయి.లిపి లేనిభాషలుకూడా ఉన్నాయి గిరిజన, గోండు,ప్రత్యేక తెగల కు ప్రత్యేక భాషలు ఎన్నోఉన్నా యి.భారత రాజ్యాంగం లో 8 వ షెడ్యూల్ లో 22 భాషలు గుర్తింపు పొంది నాయి. తను చదివింది ,బోధించేది రాజనీతి శాస్త్రం అయినప్పటికి తెలుగు పై మక్కువ తో తెలుగు బాషా భివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ వీలు దొరికినప్పుడల్లావిద్యార్థులకు తెలుగు ప్రాము కృతను తెలుపుతూనేఉన్నా రు.ప్రస్తుతం కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పౌరశాస్త్రము బోధిస్తున్నారు.తెలుగు ను ప్రేర ణాత్మకంగా తీసుకుంటు వృత్తి లోనుకొనసాగుతున్నారు. ఇంటర్‌చదువుతున్నప్పటి నుండే తెలుగులో కవితలురాస్తూ ,రాయడం మనే పిచ్చి 60 సంత్స రాల వయస్సులో కూడా కొన సాగిస్తున్నారు.రవి గాంచని చోటు కవి గాంచు ను, ప్రజా సమస్యలపై స్పందిస్తూ సమాజం కవితవస్తువు లుగామార్చు కున్నారు. నవరసా లుఅందించే సాహిత్యం లో కనిపించని,విని పించని తన దేహం నిండా అంతర్వహిణిగా పెల్లుబికె భవనాలకు అక్షరం తో రూపం ఇవ్వడం నేర్చుకున్నాడు.వ్యావహారిక భాషలో జనుల భాషలో రాయడం,కళాశాల బస్వతి నుంచి ప్రారంభం అయిన నేడు తెలుగు దినపత్రికల లో రాయడం,సమస్యల పై వ్యా సాలు రాయడం జరిగింది. స్పందన ,ఎన్నికల ముచ్చ ట్లు,షి టీం వంటి కవిత సంపు టలు రాసారు.ఇతర సంకల నల్లో ప్రచురించ బడ్డాయి.రోజు కు ఏదో ఇతి వృత్తం పై రాస్తూ నేఉన్నారు.కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహిం చిన హరి తహారం,కాళోజీ జయంతి తెలంగాణ ఆవిర్భావ దినో త్సవం అధికారికంగా నిర్వ హించిన కవి సమ్మేళనం లో పాల్గొని అప్పటి కలెక్టర్ లుజితిష్వి. పాటిల్. సత్యనారాయణ వారిచే తన పుస్తకాలను ఆవిష్కరించి అభినం దనలు పొందినారు.గాంధీ గ్లోబల్ ట్రస్ట్ హైద్రాబాద్ గాంధీ జయంతి నీటి పొదుపు అంశాలపై కవిత లు ప్రశంశలు ,బహుమతులు పొందినారు. సుధాత్రి తెలంగా సాహితి సంస్థ బాసర లో నిర్వ హించిన కార్యక్రమంలో ఉత్త మ ఉపాధ్యాయ రత్న అవార్డ ను,ప్రముఖ సాహితి సంస్థ పూడిమి వారి చే రమణ చారి చేతుల మీదుగా ఉపాధ్యా య పురస్కారంపొందినారు. విద్యార్థుల చే అనేక పర్యాయాలు సన్మానంపొంది నారు. వేదిక ఏదీ ఆయిన తన వాగ్దాటి తో సభికులను కవితాత్మక ంగా ఆకర్శిస్తారు.300 పైగా కవి తలురాసారు. నేటినిజం,సాహితి కిరణం,వాట్స ఆఫ్ సమూ హాలు మహతి కవి సంగమం, దర్పణం, మొదలగు సమూ హాలుపత్రికల్లో వాస్తారు. ఉదాహరణకు కామారెడ్డి ని ఆగం చేస్తున్న వర్షం పై ఆవేదన అవసరం ఉన్నప్పుడు రావు ఆకాశం కై రైతు నీ వంకే చూస్తాడు నీ కరుణ కోసం కప్పకప్ప కావిడి ఆడం,పిలవని పేరంటానికి వచ్చిఉన్నదంతా ఉడుసుక పోతున్నావు నీకేమి న్యాయం చిల్లు పడకు ఆకాశమా! అగుము అగుముఇల్లు కూలి కొందరు నిరాశ్రయులు అవు తున్నారు.అమ్మ వానమ్మ దండం పెడుతాం ఆపు ఆపు మమ్ము కారుణించు కళ్ళల్లో అశ్రువులు కారుతూ అక్షరం ద్వారా వేడుకుంటున్నారు తన భార్య అంగన్వాడీ టీచర్ గా పనిచేస్తూ చిన్న చిన్న కవితలు రాస్తూ తెలుగులో ప్రోత్సహిస్తు న్నారు.ప్రపంచ తెలుగు మహా సభల్లో పాల్గొని మూడు వేల నగదు ప్రశంస పత్రం అందు కున్నారు.నేడు అగ్రగామి దేశా లుఅయిన జర్మనీ,జపాన్,కొరియా,ఫ్రాన్స్ దేశాలువారిమాతృ భాష లొనే ఉన్నత విద్యను కొనసాగిస్తున్నారు. వారి మాతృభాష వారి అభివృద్ధికి అడ్డు తగుల లేదు.సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి రమణ,మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు,ప్రపంచ ప్రసిద్ధి చెందిన చాలా మంది తెలుగుభాషలోనేచదువుకున్నవారే,బ్రౌన్ ధోరచే కీర్తించ బడ్డ, ఇటాలియన్ ఆఫ్ ఈస్ట్ గా కీర్తించ బడ్డ మన తెలుగుకు తెగులు పట్టించకండి.ఏ భాషకులేనివర్ణమాల,అందమైననుడికారాలు,వచన ం,పద్యం,గద్యం,నాటకం,బుర్రకథ ,హరి కథ అట్లే ఇమిడి పోయే బాషా మాండలికం ఏదీ అయిన ఆరో గ్యకరమైన కండరాల నరాల ఉత్తేజం కూడా తెలుగుఎంతో మేలు.చార్లెస్ జెడ్ చెప్పిన సూ త్రం ప్రకారం ఒక భాషనేర్చుకుం టే మరో బాషా సులువుగా వస్తుంది. ఇద్దరు తమిళు లు కలిస్తే తమిళంలో మాట్లిడితే మన వాళ్ళు పరాయి బాషా మోజులోఇతరబాషామాట్లాడు తారు.ఇంగ్లీష్ వస్తేనే బతుకు అనే బ్రమ నుండి బయటకు రావాలి. ఇంగ్లీష్ ఒక భాష గా చూద్దాంమోజుగాకాదు.తెలుగు భాష ఇంటి నుండేప్రారంభం అవ్వాలి.అర్థం కాని కుతాల కన్న వ్యావహారిక తెలుగు ను మన ఊరు,మన ప్రాంతం మన రాష్ట్రం తెలుగు భాషను ప్రేమతో నేర్పుదాం,తెలుగు చరితం ఘనం.సల్లల ఎంతచితికిన వెన్న వస్తూనే ఉంటుందినెయ్యిల బలంఇస్తూనేఉంటుం ది.తెలుగును ప్రేమిద్దాం, లాలిద్దాం,ఆధారిద్దాం.

## వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించినటువంటి ఇన్చార్జి మంత్రివర్యులు సీతక్క, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ గారు, జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్ గారు

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాలను రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. ధనసరి అనసూయ సీతక్క గారు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ గారు, ఎంపీ సురేష్ శెట్కార్ గారు పరిశీలించారు. వర్షాల కారణంగా రహదారులు కోతకు గురైన పరిస్థితులను, లోతట్టు గ్రామాల్లో ముంపు ముప్పును మంత్రి సీతక్క గారు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ గారు, ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ గారు స్వయంగా పరిశీలించారు. స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను ఆరా తీశారు.

## రైల్వే లైన్ మరమత్తు పనులను పరిశీలించిన రైల్వే ఐజి

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని రామేశ్వర్ పల్లి తలమడ్ల రైల్వే స్టేషన్ల మధ్యలో బుధవారం కురిసిన అతి భారీ వర్షాలకు రైల్వే ట్రాక్ పూర్తిగా దెబ్బ తినడంతో రైల్వే సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన మరమత్తు పనులను చేపట్టారు. గురువారం మరమ్మత్తు పనులను పరిశీలించేందుకు రైల్వే ఐజి రమేష్ నాయుడు మండల కేంద్రా నికి వచ్చి సిబ్బందిని అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ భారీ వర్షాలకు పెద్ద ఎత్తున రైల్వే ట్రాక్ ధ్వంసం అయిందని, 12 గంటల లోపు రైల్వే ట్రాక్ మరమ్మత్తు పనులను చేపట్టి రైళ్లను పునరుద్ధరి ంచినట్లు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రైల్వే సిబ్బంది అప్రమత్తంగా ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో రైల్వే ఎస్పీ చందన దీప్తి, డి.ఎస్.పి శ్రీనివాస్, రైల్వే ఎస్ఐలు శ్రీనివాసరావు, లింబాద్రి రైల్వే సిబ్బంది ఉన్నారు

## భారీ వర్షాల కారణంగా 44వ జాతీయ రహదారి దెబ్బతినడంతో వాహనాల దారి మళ్లింపు

**- జిల్లా ఎస్పీ**

**సూర్య కామరెడ్డి జిల్లా ప్రతినిధి**



గత రెండు రోజులుగా కామారెడ్డి జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలు అనే పద్యంలో అనేక రహదారులు దెబ్బ తినడంతో పాటు 44వ జాతీయ రహదారి బిక్కనూరు జంగంపల్లి సమీపంలో జాతీయ రహదారి దెబ్బ తినడంతో వాహనాలను దారి మళ్లింపు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వాహనాలను మేడ్చల్ వద్ద నుండి డైవర్ట్ చేస్తున్నట్లు ఫోర్ వీలర్ వాహనాలను రామాయంపేట వద్ద నుండి డైవర్ట్ చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు ప్రకటించారు. జాతీయ రహదారి పునరుద్ధరణ పనులు జరుగుతున్నందున అంతరాయం కలగకుండా వాహనదారులు సహకరించాలని ఆయన కోరారు.

## బాధితులకు యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు అందించాలి జిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్క

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




కామారెడ్డి జిల్లా కేంద్రంలో కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న ఇండ్లను రోడ్లను పర్యవేక్షించడానికి వచ్చిన మంత్రి సీతక్క ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ జహీరాబాద్ ఎంపీ సురేష్ శంకర్ జిల్లా కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ప్రభుత్వ సిబ్బంది కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ జన సమితి నాయకులు వీరితోపాటు ఏరియల్ సర్వేలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రిగారు సీతక్క మహమ్మద్ అలీ షబ్బీర్ అలీ బాధిత ప్రజలకు అండగా ఉంటామని ఎలాంటి ఆందోళనకు గురికా వద్దని మీ వెంబడ ప్రభుత్వము ఉంటుందని బాధితులకు భరోసా కలిగించారు. ప్రభుత్వ సిబ్బందిని యుద్ధ ప్రాదిపాదికన సహాయక చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహిళా శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు యువజన నాయకులు గురువుల శ్రీనివాస్ ఐరన్ సందీప్, తోపాటు తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు కుంభాల లక్ష్మణ్ యాదవ్ ఫుల్ సింగ్ రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రసన్న పటేల్ కుమార్ కన్నయ్య మొదలగు వారు పాల్గొన్నారు.

## నిజాంసాగర్ ప్రాజెక్టు 27 గేట్లు ఎత్తివేత

### - 2 లక్షల 29 వేల 256 క్యూసెక్కుల నీటి విడుదల

**సూర్య నిజాంసాగర్**



నిజాంసాగర్ ప్రాజెక్టు 27 గేట్ల ద్వారా 2, లక్షల 29వేల 256 క్యూసెక్కుల నీటిని మంజీరా లోకి విడుదల చేస్తున్నారు. ఎగువ భాగంలో కురిసిన వర్షాల కారణంగా నిజాంసాగర్ ప్రాజెక్టు లోకి భారీగా ఇన్ఫో వచ్చి చేరు తూ ఉండడంతో ప్రాజెక్టు వరద గేట్లు ఎత్తి నీటి విడుదలను కొనసా గిస్తున్నట్లు నీటిపారుల శాఖ అధికారులు గురువారం సాయంత్రం తెలిపా రు. నీటిని వరద గేట్ల ద్వారా దిగువ పరివాహక ప్రాంతంలోకి విడుదల చేస్తున్నారు. దిగువ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నీటిపారు శాఖ అధికారులు సూచించారు. దిగు పరివాహక ప్రాంత ప్రజలు మంజీరా లోకి వెళ్ళవద్దని నీటిపారుదల శాఖ అధికారులు ప్రజలను సూచి ంచారు. గేట్లు ఎత్తడంతో ముంపునకు గురైన మర్పల్లి గ్రామస్తులను గోర్గల్ గేటు వద్ద గల అచ్చంపేట్ పిఎసిఎస్ ఫంక్షన్ హాల్ లో బుధవారం రాత్రి తరలించారు. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఆదేశాల మేరకు మర్పల్లి గ్రామస్తులను పునరావాస కేంద్రానికి తరలించినట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు బుధవారం రాత్రి నియోజకవర్గంలో ముంపునకు గురైన గ్రామాలలో సుడిగాలి పర్యటన చేసి పర్మిటించారు.. ప్రజలకు ఆయన మనోధైర్యం కలిగించారు. భారీ వర్షాల కారణంగా ముంపునకు గురైన గ్రామాల ప్రజలతో మాట్లాడి వారికి మనో ధైర్యం కలిగించారు.. మీకు నేనున్నాను మీరు అధైర్య పడవద్దని ఆయన ప్రజలకు సూచించారు.

## ముంపు గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

**సూర్య నిజాంసాగర్**



జుక్కల్ నియోజకవర్గం లో వరద నీటి ముంపునకు గురైన గ్రామా లలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పర్యటించారు. బుధ, గురు వారాల్లో ఆయన నియోజ వర్గం లోని గ్రామాల్లో రాత్రి పగలు తేడా లేకుండా తిరుగుతూ ప్రజల కు మనోధైర్యం కలిగించారు. మీకు నేనున్నాను మీరు అధైర్య పడవద్దు అని చెబుతూ ప్రజలకు ధైర్యం కల్పిం చారు. బుధవారం రాత్రి నిజాంసాగర్ మండలంలోని మర్పల్లి గ్రామంలో పర్యటించి ప్రజలకు మీకు నేను అండ గా ఉంటాను అంటూ ధైర్యం కల్పిం చారు. గురువారం మహమ్మద్ నగర్ మండలంలోని తునికి పల్లి గ్రామంలో ట్రాక్టర్ పై వెళ్లి గ్రామంలో పర్యటిం చి ప్రజలతో మమేకమై వారికి ధైర్యం కల్పించారు. ఎవరికి ఏ ఆపద వచ్చినా నేనున్నాను మీరు అధైర్య పడవద్దని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పిట్లం వ్యవసా య మార్కెట్ కమిటీ చైర్మన్ చికోటి మనోజ్ కుమార్, ఉమ్మడి నిజాంసాగర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## వ్యాన్ ఢీ కొని వ్యక్తి మృతి

**సూర్య మోపాల్**

నగరంలోని ఐదవ టౌన్ పరిధి లోని వర్ని చౌరస్తా వద్ద బోయ గల్లికి చెం దిన కిషన్ అనే వ్యక్తి గాజుల్ పేట్ నుండి వర్ని చోరస్తా కు వెళ్ళుతుండగా ఢీసీఎం వ్యాన్ ఢీ కొని అక్కడికక్కడే మృతి చెందాడు. కిషన్ అనే వ్యక్తి సు మారు 45 సంవత్సరాలు ఒక కుమారుడు ఉన్నట్లు పోలుసులు వెల్లడిం చారు. సంఘటన స్థలానికి ఐదవ టౌన్ ఎసై గంగాధర్ సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాద ఘటనకు సంబంధించిన వివరాలను పరశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నారు. ఢీసీఎం వ్యాన్ ఢీ కొని పారి పోతుండగా స్థానికులు ఐదో టౌన్ వద్ద పట్టుకొని పోలీసులకు అప్పగిం చారు.

# జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో

**-టెలీకాన్ఫరెన్స్ ద్వారా అధికారులను అప్రమత్తం చేసిన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మాత్యులు జిల్లా ఇన్చార్జి మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



గురువారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ లతో కలిసి జిల్లా ప్రత్యేక అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా అధికారులు, బాన్స్వాడ సబ్ కలెక్టర్, కామారెడ్డి, ఎల్లారెడ్డి ఆర్డీవోలు ఇంజనీరింగ్ అధికారులు, మండల ప్రత్యేక అధికారులతో జిల్లాలో అధిక వర్షాలు వరద పరిస్థితిపై టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ జిల్లాలో భారీ వరద నేపథ్యంలో ఎలాంటి ప్రాణ ఆస్తి నష్టం కలగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండి తగుచర్యలు తీసుకోవాలన్నారు. ప్రాజెక్టులు చెరువులు పూర్తిగా నిండి నీటిని కిందికి వదిలినప్పుడు పరివాహక ప్రాంత గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని, రిలీఫ్ క్యాంపులకు పంపించాలని అన్నారు. లోతట్టు ప్రాంతాలలో ఇండ్లలోకి చేరిన వరద నీరును త్వరగా బయటకు పంపించే ఏర్పాటు చేయాలని, బాధితులను రిలీఫ్ క్యాంపులకు తరలించాలని అన్నారు. తడిచిన ఇండ్లు ఏ క్షణమైనా కూలిపోయే ప్రమాదం ఉన్నందున వర్షాలు తగ్గు ముఖం పట్టిన కూడా ఆయా ఇళ్లలో ప్రజలు నివాసం ఉండకుండా చూడాలన్నారు. వంగిన విద్యుత్ స్తంభాలు, ప్రమాదకరంగా ప్రవహిస్తున్న వాగులు, వంకలు, పాడు పడ్డ భవనాల వద్దకు ప్రజలు వెళ్లకుండా చూడాలని, వ్యవసాయ, విద్యుత్తు, ఆర్&బి, పంచాయతీ రాజ్, గ్రామపంచాయతీ, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఆయా శాఖల ద్వారా తగు చర్యలు తీసుకోవాలని, మిషన్ భగీరథ వాటర్ పైప్ లైన్ కు లీకేజ్ లేకుండా చూడాలని, అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి ప్రమాదకరమైన బ్రిడ్జిలు, కల్వర్టుల వద్ద నుండి ప్రజలు ప్రయాణాలు కొనసాగించకుండా గట్టి పోలీసు వద్ద వస్తే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎంపీ సురేష్ షెట్కార్ మాట్లాడుతూ జిల్లాలో వాగులు విపరీతంగా ప్రవహిస్తున్నాయని నిజాంసాగర్, పోచారం ప్రాజెక్టులనుండి నీరు వదిలే ముందు పరివాహక గ్రామాల ప్రజలను అలర్ట్ చేయాలని సూచించారు. ఉమ్మడి నిజామాబాద్ ప్రత్యేక అధికారి రాజీవ్ గాంధీ హనుమంత్ మాట్లాడుతూ రిలీఫ్ కేంద్రాలకు వరద బాధితులను తరలించి వారికి ఇబ్బంది కలగకుండా పరిశుభ్రంగా ఆహారం వండి వేడిగా వడ్డించాలని అన్నారు. నిజంసాగర్ కింది గ్రామాల ప్రజలను అప్రమత్తం చేసి నీటిని వదలాలని అన్నారు. నిన్నటి రోజున వచ్చిన వరద ఆకస్మికంగా వచ్చింది కానీ ఈరోజు మాత్రం రెడ్ మరియు యెల్లో అలర్ట్ జారీ చేసిన తర్వాత వర్షం కురుస్తుంది కాబట్టి ఎలాంటి అవాంఛనియా సంఘటనలో జరగకుండా జాగ్రత్త పడాలన్నారు. పైనుండి వరద నీరు ప్రవహిస్తున్న లో లెవెల్ కాజ్వేల్, బ్రిడ్జిల వద్ద 100 నుండి 200 మీటర్ల దూరంలోనే ట్రాఫిక్ ని ఆపేసి ప్రత్యామ్నాయ మార్గాలను సూచించాలని తెలిపారు. వర్షం వల్ల భూమి చిత్తడిగా మారి ఇబ్బందిని కలుగజేస్తాయని పారిశుధ్య కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ నిజాం సాగర్ నుండి అధిక మొత్తంలో నీటిని వదులుతున్నందున పరిసర గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలనీ, బాన్స్వాడ సబ్ కలెక్టర్ మరియు ఆర్డీవోలు ఎప్పటికప్పుడు మండల స్థాయి అధికారులతో సమీక్షిస్తూ రిలీఫ్ కేంద్రాలను నిర్వహించాలని, ప్రమాదకరమైన లో లెవెల్ కాజ్వే లు, కల్వర్టుల వద్ద ప్రజలు ప్రయాణం చేయకుండా కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని, శుద్ధమైన త్రాగునీరు, నిరంతరాయ విద్యుత్తు సరఫరయ్యేలా చూడాలని, వరద నిర్వహణ కోసం తీసుకుంటున్న చర్యలను ఎప్పటికప్పుడు తెలియజేయాలని అధికారులను ఆదేశించారు.

# భారీ వర్ష సూచనల నేపథ్యంలో అందరూ అప్రమత్తంగా ఉండాలి

**- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి -సీ.పీ సాయి చైతన్య తో కలిసి వరద ఉద్ధృతిపై సమీక్ష**

**-ముంపు ప్రాంతాలలో చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు దిశా నిర్దేశం**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**




రానున్న 48 గంటల పాటు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు చేసిన దృష్ట్యా అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. పట్టణాలు, గ్రామాలు, తండాలలో ప్రజలను కూడా అప్రమత్తం చేయాలని, ఎక్కడ కూడా ఏ చిన్న అవాంచనీయ సంఘటన చోటుచేసుకో కుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని సూచిం చారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదా యంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుండి పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తో కలిసి కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి గురువారం ఉదయం నుండి జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాల్లో నెలకొని ఉన్న పరిస్థితులను సమీక్షించారు. ఏకధాటిగా కురుస్తున్న వర్షాల వల్ల ఎక్కడెక్కడ చెరువులు, కుంటలు, వాగులు తెగిపోయాయి, ముంపునకు గురైన నివాస ప్రాంతాలు, దెబ్బతిన్న రోడ్లు, పడిపోయిన విద్యుత్ స్తంభాలు, కొట్టుకుపోయిన ట్రాన్స్ఫార్మర్లు తదితర వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, క్షేత్రస్థాయి అధికారులకు తక్షణ సహాయక చర్యలపై దిశా నిర్దేశం చేశారు. వరద ముంపునకు గురయ్యే ప్రమాదం పొంచి ఉన్న గ్రామాలు, తండాల ప్రజలను హుటాహుటిన పునరావాస కేంద్రాలకు, సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. వరద ఉధృతి పెరిగే అవకాశాలు ఉన్నందున అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, ప్రజలను కూడా మైకుల ద్వారా అప్రమత్తం చేయాలని కలెక్టర్ సూచిం చారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడి న గ్రామాలలో తక్షణమే విద్యుత్ పునరుద్ధ రణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయా శాఖల అధికారులు, సిబ్బంది కార్యస్థానాల్లో అందుబాటులో ఉంటూ, క్షేత్రస్థాయి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని, ఎక్కడైనా ప్రజలకు ఇబ్బందులు ఏర్పడితే వెంటనే సహాయక చర్యలు చేపట్టేలా అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉండా లన్నారు. రానున్న 48 గంటల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, అత్యవ సరం అయితేనే ప్రజలు ఇళ్ళ నుండి బయటకు రావాలని కలెక్టర్ హితవు పలికారు. ఈ మేరకు అన్ని నివాస ప్రాంతాలలో టాంటాం, మైకుల ద్వారా ప్రచారం నిర్వహిస్తూ ప్రజలను అప్రమ త్తం చేయాలని అధికారులను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు, పర్యాటక ప్రదేశాల వద్దకు ప్రజలు ఎవరూ వెళ్ళకుండా జాగ్రత్తలు తీసుకో వాలని, చేపల వేట, ఈత కోసం చెరువులు, కాలువలు, రిజర్వాయర్లలోకి దిగకుండా కట్టడి చేయాలని, అవసరమైన చోట పోలీసు బందో బస్తు, పికెటింగ్ లను ఏర్పాటు చేయించాలని ఆదేశించారు. అవసరమైన వెంటనే సహాయక చర్యలు చేపట్టేలా జేసీబీలు, ఇసుక బస్తాలను సిద్ధంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిష నర్లను, ఎంపీడీఓలు, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, ఇరిగేషన్ తదితర శాఖల అధికారు లను ఆదేశించారు. కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేసి, ప్రజలకు వరద పరిస్థితిపై సమా చారం తెలియజేస్తూ అప్రమత్తం చేయాలన్నారు. తెగిన విద్యుత్ వైర్ ల సమీపంలోకి ప్రజలు వెళ్ళకుండా చూడాలన్నారు. శిథిలావస్థకు చేరిన ఇళ్ళలో ఉంటున్న వారిని తక్షణమే ఖాళీ చేయిం చాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందస్తు గానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నా రు. అన్ని శాఖల అధికారులు పరస్పరం సమన్వ యంతో పనిచేస్తూ, భారీ వర్షాల వల్ల జిల్లాలో ఎలాంటి ఘటనలు జరుగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. సమీక్షలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కు మార్ వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# సబ్సిడీ పరికరాలకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య వేల్పూర్**

వ్యవసాయ యాంత్రీకరణ పథకం 2025-26 సంవత్సరంకి గాను ట్రాక్టర్ తో నడిచే వ్యవసాయ పరికరాలు,స్ప్రేయర్లు,సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్ ,ఇతర వ్యవసాయ సంబంధిత పరీకరాలు సబ్సిడీ పై కావలసిన రైతులు సంబంధి త వ్యవసాయ విస్తీర్ణ అధికారులను సంప్రదించి సెప్టెంబర్ 9 తారీకు లో పల దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి శృతి తెలిపా రు.వానకాలం 2025 సీజన్ "పంట నమోదు"ప్రక్రియ ప్రారంభం అయ్యిం దని కావున రైతు సోదరులు పంట వివరాలు అందించడం లో సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారులకు సహకరించలని తెలిపారు.

# వేల్పూర్ లో పర్యవేక్షించిన డిసిపి

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండలంలోని మోతే కప్పల వాగు పచ్చలనడు కూడా తదితర గ్రామాల్లోని వాగులను అదనపు డిసిపి బస్వారెడ్డి పరిశీలించారు. అనంతరం భారీ వర్షాల వల్ల ఇబ్బందులు ఏర్పడితే ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎస్ఐ సంజీవ్ కి సూచించారు .ప్రజల అప్రమత్తంగా ఉండాలని వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్న దృష్ట్యా ఎవరు అటువైపు వెళ్ళకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

# ఆర్మూర్ లో భారీ వర్షం..ఇళ్లల్లోకి చేరిన నీరు. లోతట్టు ప్రాంతాలు జలమయం

**- అప్రమత్తమైన అధికారులు**

**సూర్య ఆర్మూర్ ప్రతినిధి.**



ఆర్మూర్ పట్టణంతోపాటు డివిజన్ పరిధిలోని బాల్కొండ ఆర్మూర్ నియోజకవర్గంలోని ఆయా గ్రామా ల్లో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. లోతట్టు ప్రాంతాలు జలమయ మయ్యాయి. ఇళ్లల్లోకి వర్షం నీరు చేరుకోవడంతో కాలనీవాసులు నాన యాతన పడాల్సి వచ్చింది. అధికారులు అప్రమత్తమై ఎక్కడికక్కడే సహాయక చర్యలు చేపడుతున్నారు. వేల్పూర్ మండలంలోని పచ్చల నడ్కుడ ప్రధాన వాగు పొంగి పొర్లుతోంది. సుమారు 40 సంవత్సరాల క్రితం కురిసిన వర్షం కారణంగా చూసిన వరద నీటిని మళ్లీ ఇప్పుడే చూస్తున్నామని స్థానికులు పేర్కొన్నారు. కాగా ఆర్మూర్ ప్రాంతంలో మున్సిపల్, పోలీస్ అధికారులు అప్రమత్తమయ్యారు. ఆర్మూర్ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ, సిక్కు కాలనీ, విద్యానగర్, యోగేశ్వర కాలనీ, మామిడిపల్లి, కోటార్మూర్, పెర్కిట్ గ్రామాలలో భారీ వర్షానికి నిండి పోయాయి. ఆర్మూర్ పట్టణంలోని కమల నెహ్రూ కాలనీలో బండరాయి జారీ పడడంతో ఒక ఇల్లు ధ్వంసం అయింది.అదేవిధంగా మండలంలోని గోవింద్ పెట్, చేపూర్, పిప్పిరి, మంథని తదితర గ్రామాల్లోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. దీంతో ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ రాజు సిఐ సత్యనారాయణ గౌడ్ ఇతర సిబ్బంది వర్షంతో నిండిన లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు.అవసరమైన తగు చర్యలు చేపట్టారు. ప్రజలకు అవగాహన కల్పిస్తూ అవసరమైతే తప్ప ఇండ్లల్లో నుండి బయటకు రావద్దని సూచిస్తున్నారు. ఎలాంటి ప్రమాదం జరిగితే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని కోరుతున్నారు



# పోచారం ప్రాజెక్టు వద్ద పుడ్చివేత పనులు

**- ఎమ్మెల్యే ఆదేశాలతో జరుగుతున్న పనులు**

**సూర్య, నాగిరెడ్డి పేట్**



పోచారం ప్రాజెక్టు గేట్లు వద్ద మట్టి కోతకు గురికావడంతో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు గురువారం అధికారులు పూడ్చివేత పనులను నిర్వహిస్తున్నారు. ప్రాజెక్టులోకి భారీగా వరద రావడంతో ప్రాజెక్టు గేట్ల వద్ద మట్టి కోతకు గురై, గుంతలా ఏర్పడింది.దీంతో ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి, ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాస్ రావు, నీటిపారుదల శాఖ డీ ఈ వెంకటేశ్వర్లు,మండల అధికారులు, మండల కాంగ్రెస్ నాయకుల సమక్షంలో పూడ్చివేత పనులు జరుగుతున్నాయి. ట్రాక్టర్ల ద్వారా, టిప్పర్ల ద్వారా మట్టిని తీసుకొస్తూ జేసీబీ తో కోత ఏర్పడిన గుంతను పూడ్చేస్తున్నారు. అధికారులు , నాయకులు మట్టిని సంచుల్లో నింపి సహాయం చేస్తున్నారు. ప్రాజెక్టు వద్ద మట్టి కోతకు గురి కావడంతో వెంటనే పూడ్చివేత పనులు చేపట్టడం పట్ల ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి సీఐ రాజా రెడ్డి,తహసీల్దార్ శ్రీనివాస్ రావు,ఎస్సై భార్గవ్ గౌడ్, మండల కాంగ్రెస్ నాయకులు శ్రీధర్ గౌడ్, రాంచంద్రారెడ్డి ,వాసు రెడ్డి,మురళి గౌడ్, శివకుమార్, సురేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

